## జంట జలాశయాలకు తగ్గిన వరద ఉధృతి

**సందర్శకులను అనుమతించని జల మండలి అధికారులు**

నార్సింగి, జూలై 23 ప్రభాతవార్త : రాజధాని శివారుల్లో ఉన్న జంట జలాశయాలకు వరద ఉధృతి తగ్గింది. దీంతో జల మండలి అధికారులు ఆదివారం హిమాయత్ సాగర్ జలాశయం వద్ద 4.గేట్లు మూసి వేశారు. కేవలం 2.గేట్లను అడుగు మేర ఎత్తి ఈసీ వాగులోకి వరద నీటిని వదిలి పెడుతున్నారు. గండిపేట జలాశయంకు మరో 4.అడుగుల నీరు వస్తేనే గేట్లు ఎత్తే అవకాశం ఉంది. పైనుంచి ఆశించిన స్థాయిలో వాగులు రావడం లేదని, ఇప్పట్లో గేట్లు తీసే అవకాశం లేదని అధికారులు పేర్కొంటున్నారు. శనివారం వరద ఉధృతి ఎక్కువగా ఉన్నందున ఏకంగా 6.గేట్లు 2.అడుగుల మేర ఎత్తి దిగువకు 4,200 క్యూసెక్కుల నీటిని వదిలి పెట్టారు. ఆదివారం ఈ జలాశయంలోకి వెయ్యి క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా 1,340.క్యూసెక్కుల నీటిని మాత్రమే దిగువకు వదులుతున్నామని జల మండలి డిజిఎం రేణుక వివరించారు. కానీ సందర్శకులను మాత్రం చెరువు కట్టపైకి అనుమతించడం లేదు. రెండు వైపులా ఉన్న గేట్లకు తాళాలు వేసి, సిబ్బందిని అక్కడే విధులు నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. చెరువు అందాలు చూసేందుకు వెళ్లి ఫొటోలు, సెల్ఫీలు తీసుకుంటూ ప్రాణాలపైకి తెచ్చుకుంటారన్న ఉద్దేశంతోనే, సందర్శకులను అనుమతించడం లేదని తెలిపారు. ఇందుకు సందర్శకులంతా సహకరించాలని రేణుక పేర్కొన్నారు. ఆదివారం సెలవు దినం కావడం వలన పెద్ద ఎత్తున నగరం నుంచి పర్యాటకులు కొత్త నీటిని చూద్దామని వచ్చారు. కానీ అధికారులు తీసుకున్న నిర్ణయంతో ఉసూరుమంటూ వెనుదిరిగి వెళ్లారు.



హైదరాబాద్ వార్త

## అసమానతలు, ఆధిపత్యాలులేని వ్యక్తిత్వం హరగోపాల్‌ది

**'మార్పు కోసం' పుస్తకావిష్కరణ సభలో వక్తలు**



'మార్పు కోసం' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వి.రామచంద్రమూర్తి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు

చిక్కడపల్లి, జూలై 23 ప్రభాతవార్త: అసమానతలు, ఆధిపత్యాలులేని మానవీయ ప్రజాస్వామిక విలువలు వికసించే సమాజ నిర్మాణం కోసం రాజకీయ పరివర్తన కోసం కృషి చేసిన వ్యక్తి ప్రొఫెసర్ హరగోపాల్ అని వక్తలు పేర్కొన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో 'సామాజిక చలనంలో హరగోపాల్ ఆలోచనలు' పేరుతో ఐదు పుస్తకాల పరిచయం, 'మార్పు కోసం' పుస్తకావిష్కరణ సభ జరిగింది. 'ఒక రోజంతా సభ' పేరుతో జరిగిన పుస్తకావిష్కరణ సభకు ఎం.నారాయణ అధ్యక్షత వహించారు. ప్రముఖ పాత్రికేయులు కె.రామచంద్ర మూర్తి పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. ఉదయం ఎ.తిమ్మప్ప, ఎండి.ఇక్బాల్ పాష అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్వేచ్ఛారావం పుస్తకంపై ప్రొఫెసర్ డి.నర్సింహారెడ్డి, 'ప్రజాస్వామ్య విద్యకోసం మరో పోరాటం'పై ప్రొఫెసర్ వి.ఎస్.ప్రసాద్, 'స్వేచ్ఛకోసం పుస్తకం గురించి అరణ్య కృష్ణ ప్రసంగించారు. పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 'అమరుల స్ఫూర్తి వ్యాసాలు పేరుతో 'పరిమళించిన మానవత్వం' పుస్తకం గురించి ప్రముఖ కవయిత్రి ఓల్గా ప్రసంగించగా ముందుమాటలు పేరుతో 'సందర్భం-సవాళ్ళు' పుస్తకంపై ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే ప్రసంగించారు. కార్యక్రమాన్ని ఎం.రాఘవాచారి సమన్వయ పరిచారు.

## గొప్ప వాగ్గేయకారుడు మంగళంగపల్లి బాలమురళీకృష్ణ

**తెలంగాణ పోలీసు హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త**



మంగళంపల్లి బాలమురళీకృష్ణ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న తెలంగాణ పోలీసు హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త, కళా జనార్ధన్‌మూర్తి

చిక్కడపల్లి, జూలై 23 ప్రభాతవార్త: కర్ణాటక సంగీతానికి దేశ, విదేశాల్లో ప్రాచుర్యం తీసుకువచ్చిన గొప్ప వాగ్గేయకారుడు మంగళంగపల్లి బాలమురళీ కృష్ణ అని తెలంగాణ పోలీసు హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త అన్నారు. శాస్త్రీయ సంగీతం అంటే ఏ కొద్ది మంది సంప్రదాయవాదులకు మాత్రమే పరిమితం అని భావించే కాలంలో సామాన్య ప్రజలను సైతం అస్వాదించే రీతిలో ప్రదర్శనలు ఇచ్చి ఆ సంగీతం ప్రతిష్టను బాలమురళీ కృష్ణ పెంచారని అన్నారు. ఆదివారం త్యాగరాయ గానసభలో శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో కర్ణాటక సంగీత గాయకులు, పద్మభూషణ్ మంగళంపల్లి బాలమురళీ కృష్ణ యాదిలో కార్యక్రమంలో భాగంగా డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ జయంతి సభ గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్. జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. కొల్లేటి దామోదర్‌గుప్త మాట్లాడుతూ ఆరవ ఏటనే మహా పండితులు ముందు గానం చేసి వారిచే మెప్పు పొందిన బాలమురళీ జీవితాంతం సంగీతమే శ్వాసగా గడిపారని వివరించారు.

## జూపార్కులో గంధం చెట్లు నరికి వేతలో అన్ని కోణాల్లో దర్యాప్తు

**ఫలక్‌నుమా ఏసిపి షేక్ జహంగీర్**

చార్మినార్, జూలై 23 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కులో గంధం చెట్లు నరికి వేసిన సంఘటనకు సంబంధించిన కేసును అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నామని ఫలక్‌నుమా ఏసిపి షేక్ జహంగీర్ తెలిపారు. ఈ నెల 20వ తేదీన గుర్తు తెలియని దొంగలు జూపార్కు లోపలకు ప్రవేశించి జూపార్కులోని ఏడు గంధం చెట్లను నరికి గంధం చెక్కలను తీసుకెళ్లి పోయారు. జూపార్కులో గంధం చెట్లు నరికి వేసిన విషయాన్ని జూపార్కు క్యూరేటర్ ప్రశాంత్ బాజిరావు పాటిల్ బహదూర్‌పుర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విషయం విధితమే. జూపార్కులో గంధం చెట్లు నరికి వేసిన కేసును అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నామని, కేసుకు సంబంధించి దొంగలను పట్టు కుంటామని ఫలక్‌నుమా ఏసిపి షేక్ జహంగీర్ వెల్లడించారు. ఈ కేసులో జూపార్కు ఉద్యోగులను సైతం విచారిస్తున్నామని, సిసి టివిల పుటేజ్‌లను పరిశీలిస్తున్నామని ఆయన వెల్లడించారు. కాగా శనివారం ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్‌వేటర్ ఆఫ్ తెలంగాణ ఫారెస్ట్,(వైల్డ్ లైఫ్) రాష్ట్ర చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ లోకేష్ జైస్వాల్ జూపార్కును సందర్శించారు.

## ఐటి రంగంలో ప్రపంచస్థాయిలో తెలంగాణ రాష్ట్రం



కేటీఆర్ పాటల సీడిని ఆవిష్కరణ

రవీంద్రభారతి, జూలై 23 ప్రభాతవార్త : ఎన్నారై బిఆర్ఎస్ సెల్, లండన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతి 2వ అంతస్తులో ప్రివ్యూ థియేటర్‌లో ఆదివారం సాయంత్రం పట్టుదల, నిరంతర అశేషకృషి, కార్యదక్షతతో ఐటి రంగంలో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచస్థాయిలో నిలబెడుతున్న తెలంగాణ రాష్ట్ర ఐటి, పురపాలకశాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కెటీఆర్) పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన ప్రగతికి ప్రతినిధి మన కేటీఆర్ పాటల సీడిని తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర టీవి, థియేటర్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, ఎన్నారై బిఆర్ఎస్ సెల్, లండన్ అనిల్ కుర్మాచలం తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా, రాష్ట్ర ఫుడ్స్ ఛైర్మన్ రాజీవ్‌సాగర్, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్, రాష్ట్ర సాట్స్ ఛైర్మన్ ఆంజనేయగౌడ్, రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డా. డి.బాలరాజుయాదవ్ పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాల్లో గంగపుత్ర ప్రతినిధులు



అఫ్జల్‌గంజ్,జూలై 23ప్రభాతవార్త: తెలంగాణ నగర గంగ పుత్ర సంఘం ఆధ్వర్యంలో అఫ్జల్‌గంజ్‌లోని మహంకాళి ఆలయంలో అమ్మవారి బోనాల పండుగను అంగ రంగ వైభవంగా నిర్వహించారు.రాజ్యసభసభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్,ముషీరాబాద్ శాసన సభ్యులు ముఠా గోపాల్ గోల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు వి.పాండు యాదవ్‌లు ముఖ్య అతిథులుగా విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో గంగ పుత్ర నగర అధ్యక్షులు చాట్లసదానంద్,ప్రధాన కార్యదర్శి పిల్లి శంకర్,కార్యానిర్వాహక అధ్యక్షులు వై.శ్రీనివాస్‌రావు, కోశాధికారి టి.అమృత్‌రాజ్,కార్యదర్శి ఎ.మోహన్,నగర యువజ గంగపుత్ర అధ్యక్షులు పూస రాకేష్,ప్రధాన కార్యదర్శి మామిడి శివ,ఉమేష్,ముఠా దశరత్,కృష్ణ రావు, ఎం.బాబురావు,పి.శ్రీరాములు,మహిళా ప్రతినిధులు కె.భగవతి,ఎం.సంజన, అరుణజ్యోతి,చక్రరాజశ్రీ తదితరులు పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు.గంగపుత్రులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం మణిపూర్ ఘటన



నిరసన తెలుపుతున్న అనిల్‌కుమార్ యాదవ్ తదితరులు

ధర్నాచౌక్, జూలై 23, ప్రభాతవార్త: బీజేపీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం మణిపూర్‌లో జరుగుతున్న ఘటనలని సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.అనిల్‌కుమార్ యాదవ్ ఆరోపించారు. మణిపూర్‌లో జరుగుతున్న అఘాయిత్యాలను నిరసిస్తూ ఆదివారం కవాడిగూడ డివిజన్‌లో పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మోదీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. అనంతరం అనిల్‌కుమార్ మాట్లాడుతూ మణిపూర్‌లో చాలాకాలంగా అల్లర్లు జరగుతున్నప్పటికీ ప్రభుత్వం మౌనంగా చూస్తోందని మండిపడ్డారు. మణిపూర్‌లో పరిస్థితులు చక్కదిద్దలేని అసమర్ధ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మణిపూర్‌లో జరుగుతున్న ఘటనలపై స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మోదీ డౌన్ డౌన్ అంటూ ప్లకార్డులతో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేత నోమాల ప్రకాష్‌రావ్, మాజీ కార్పోరేటర్‌లు వాజిద్ హుస్సేన్, కల్పనాయాదవ్, పుస్తకాల కవిత, వి.డి.కృష్ణ, జగ్గు, బలరాజ్ యాదవ్, పాశం అనిల్‌యాదవ్, సంగపాక వెంకట్ పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగులో డబ్బులు పోగొట్టుకొని విద్యార్థి ఆత్మహత్య



సతీష్‌బాబు (ఫైల్)

చిక్కడపల్లి, జూలై 23ప్రభాతవార్త: ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్‌తో డబ్బులు పోగొట్టుకోవడంతో ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చిక్కడపల్లి బాయ్స్ హాస్టల్‌లో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన చిక్కడపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో తీవ్ర కలకలం రేపింది. స్థానిక ఇన్‌స్పెక్టర్ ఎన్.సంజయ్‌కుమార్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్‌తో అప్పులపాలైన డిగ్రీ విద్యార్థి ఉరుబింది సతీష్ బాబు(20) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అశోక్‌నగర్‌లోని లక్కీ బాయ్స్ హాస్టల్‌లో ఫ్యాన్‌కు గురివేసుకున్నాడు. అయితే సతీష్ గదిలోకి వెళ్లి ఎంతసేపు బయటకు రాకపోయే సరికి తలుపు పగలగొట్టి చూడగా రూమ్‌మెట్స్ షాక్‌కు గురయ్యారు. హాస్టల్ యాజమాన్యానికి సమాచారం అందించి పోలీసులకు సమాచారం అందించారు. సతీష్ విజయవాడ లయోలా కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్నట్లు తెలిపారు. గత నెల రోజుల క్రితం నుంచి బాయ్స్ హాస్టల్‌లో ఉంటున్నా రని, ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్‌లో తీవ్రంగా నష్టపోయినట్లు గ్రహించి బెట్టింగ్‌లో సతీష్ తీవ్రంగా నష్టపోయి అప్పులపాల య్యారని పోలీసులు తెలిపారు. చేసిన అప్పులు తిరిగి చెల్లించలేక మానసిక ఒత్తిడికి గురైనారని, దీంతో సతీష్ హాస్టల్‌లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. సతీష్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చామని తెలిపారు.

## సీజనల్ వ్యాధులకు ఇలా చెక్ పెట్టండి

**స్వయంగా అవగాహన కల్పించిన మంత్రి హరీష్‌రావు**

హైదరాబాద్, జులై 23 ప్రభాతవార్త : వర్షాకాలం వచ్చే సీజన్ వ్యాధులకు చెక్ పెట్టేందుకు మన పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి అంటున్నారు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు. జిహెచ్‌ఎంసి పిలుపు నిచ్చిన "ఆదివారం పది గంటలకు పది నిమిషాలు దోమల నివారణ" కార్యక్రమాన్ని మంత్రి తన ఇంట్లో చేశారు. తన ఇంటి పరిసరాలలో ఉన్న నీటి నిల్వలను తొలగించి, మొక్కల దగ్గర ఉన్న చెత్తను క్లీన్ చేశారు.

## ఆర్టీసీ బస్సు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

గచ్చిబౌలి, జూలై 23 ప్రభాతవార్త : నడుస్తున్న ఆర్‌టిసి బస్సు కిందకు దూకి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గచ్చిబౌలి పరిధిలోని కొండాపూర్‌లో చోటుచేసుకుంది. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం.. పశ్చిమబెంగాల్ రాష్ట్రం మాల్దా జిల్లా మధన్‌పూర్ పరిధిలోని ముర్గురామ్ గ్రామానికి చెందిన బిసు రాజబ్(40) కూలి పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కాగా నగరంలో పనినిమిత్తం బిసు రాజబ్ శనివారం నగరానికి వచ్చాడు. ఈ క్రమంలో నగరానికి వచ్చిన బిసు రాజబ్ శనివారం సాయంత్రం కొండాపూర్ చౌరస్తా వద్ద నడుస్తున్న బస్సు వెనుక చక్రం కిందకు నడుచుకుంటూ వచ్చి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. బస్సు డ్రైవర్ వెంటనే బస్సును నిలిపివేసినా అప్పటికే వెనుక చక్రం బిసు రాజబ్ మీదకు వెళ్లింది. వెంటనే స్థానికులు బిసు రాజబ్‌ను బయటకు గుంజి స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. దీంతో సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు బిసు రాజబ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా బిసు రాజబ్ ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదని పోలీసులు తెలిపారు.

## గోల్కొండ జగదాంబిక, మహంకాళి అమ్మవార్లకు శాంతిపూజ



అమ్మవారి శాంతి పూజలో ఆలయ కమిటీ సభ్యులు, వృత్తి పనివారు

మెహిదీపట్నం, జులై 23, ప్రభాతవార్త : గోల్కొండ జగదాంబిక-మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు ముగిసిన అనంతరం నిర్వహించే శాంతిపూజా కార్యక్రమాన్ని ఆదివారం ఆలయకమిటీ సభ్యులు, వృత్తి పనివారుల సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు వడిబియ్యం, చీరలనులతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి శాంతింపజేశారు. ఈ ప్రత్యేక పూజల్లో ఆలయ కమిటీ చైర్మన్ ఆరెల్ల జగదీష్ యాదవ్, ఈఓ శ్రీనివాస్ రాజు, జగ్గూ యాదవ్, రాజు వస్తాద్, సాయిబాబాచారి, సురేష్ చారి, శివశంకర్‌లు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాలను సందర్శించిన నాయకులు



బేగంబజార్, జులై 23 ప్రభాతవార్త: గత నాలుగు ఐదు రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా మూసినదిలోకి హిమాయత్‌సాగర్ గేట్లు ఎత్తేసి నీళ్ల వదులుతున్నారు.ఈ సందర్భంగా శనివారం గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ యువ నాయకులు గడ్డం ఆశీష్ కుమార్ యాదవ్, షాహినాయత్‌గంజ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ అజయ్‌కుమార్, రెవెన్యూ,జిహెచ్‌ఎంసి అధికారులతో లోతట్టు ప్రాంతాలను సందర్శించారు.ముస్లింజంగ్ పూల్ వంతెన కింద నివాసం ఉంటున్న వారిని దగ్గరలోని ఫంక్షన్ హాల్,కమ్యూనిటిహాల్‌లోకి తరలించి వారికి భోజనాలు వసతి ఏర్పాటు చేశారు.

## వానాకాలం కరెంట్‌తో భద్రం

**నాణ్యమైన వైర్లు, పరికరాలు వాడాలి**

**కరెంట్ స్థంభాల జోలికి పోవద్దు**

**ఇనుప వైర్లతో దండాలను కట్టుకోవద్దు**



హైదరాబాద్, జూలై 23, ప్రభాతవార్త: నీరు విద్యుత్‌ను పుట్టిస్తుంది. అదే నీరు శత్రువుగా మారి ప్రాణాలు తీస్తుంది. వానాకాలంలో అంతటా తడిగా మారుతుంది. చిత్తడి తీగలు, స్విచ్‌లు, విద్యుత్ మోటార్లు ఇతరత్రా ఉపకరణాలు వాడేవారు జాగ్రత్తలు పాటించారు. విద్యుత్ పరికరాలను జాగ్రత్తగా వినియోగించుకోవాలి. విద్యుదాఘాతం, షాట్ సర్క్యూట్ నివారించాలి. మన్నికైన ఎలక్ట్రికల్ వస్తు వులను వాడితే వానాకాలంలో సంభవించే పలు ప్రమాదాలను నివారించవచ్చు. ఈ సీజన్‌లో చిన్న పాటి జాగ్రత్తలు పాటించకపోతే ప్రమాదాలు మరింత ఎక్కువగా జరిగే అవకాశాలు ఉన్నాయి. వానాకాలంలో ప్రధానంగా ఇళ్లలో స్విచ్‌బోర్డులు ఉన్నచోట, బయట ఉండే విద్యుత్ బల్బులు తడుస్తున్న వాటి ద్వారా కూడా ఆప్రాంతాలకు విద్యుత్ సరఫరా అవుతుంది. ఇలా ఒక్కొక్కరి ఇళ్లలో గోడలకు కూడా ఎర్త్ వస్తుంది. ఇలాంటి వాటిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే మరమ్మత్తులు చేయించాలి. ఇళ్లలో బట్టలు ఆరేసేందుకు ఇనుపవైర్లను కట్టడం వల్ల అవి ఎక్కడ కరెంట్ ఉన్న చోట విద్యుత్ తీగలకు తగిలినా, విద్యుత్ తీగలతడి ఈతీగలకు తగిలినా కరెంట్ సరఫరా అవుతుంది.

**ఇనుప వైర్లతో దండాలను కట్టుకోవద్దు..** బట్టలు ఆరేసుకునే దండాలను కట్టకూడదు. ఒక వేళ కట్టి ఉంటే ఆరెండు చివర్లకు ఎక్కడైనా విద్యుత్ దానికి సరఫరా అయ్యిఎర్త్ వచ్చే అవకాశాలు ఉన్నాయా పరిశీలించాలి. ఇంటిలో ఏదేనికైనా కనెక్షన్ ఇచ్చిన పొడిగాటి వైర్లు ఉన్నా.. చుట్టిపెట్టిన వాటిని ముట్టుకోవద్దు. ఆవైర్లపైనా ఉండే స్లీవ్ రాక్కపోవడం వల్లగానీ, ఎలుకలు కొరకడం వల్లకానీ పోయి ఉండే ప్రమాదం ఉంది. చేతితో తాకే సమయంలో వాటిని సూక్ష్మంగా పరిశీలించాలి. సర్వీస్ వైర్లను, వీధి దీపాలను సవరించేందుకు విద్యుత్ స్తంబాలు ఎక్కరాదు. ఎవరైనా విద్యుత్ ఘాతానికి గురైతే దగ్గర ఉన్న వారు ప్రమాదాలకు గురైనవారిని రక్షించాలన్న ఆతృతతో ముట్టుకోవద్దు. షాక్‌కు గురైనవ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని వస్తువులను ఉపయోగించాలి. అలాంటప్పుడు విద్యుత్‌ను వెంటనే నిలిపివేయాలి. ఉరుములు మెరుపులు వచ్చినప్పుడు టివి, కంప్యూటర్లు ఆ ఎ.[illegible] చేసుకోవాలి. వెంటనే డిష్‌కనెక్షన్ తొలగించాలి. ఆన్‌లో ఉంటే షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోతాయి. వానాకాలంలో చాలామంది ఫ్రిజ్‌లు వాడరు. వాడకపోతే పైపులు మూసుకుపోతాయి. ప్రతి వారానికి ఒక్కసారైనా ఫ్రిజ్‌ను ఆన్‌చేసి వాడితే మంచింది. కెమెరాలు, ల్యాప్‌టాప్‌లు వర్షానికి తడిస్తే లోపలి భాగాలు పాడవుతాయి. అవి తడవకుండా కవర్లు వాడాలి. అలాగే వర్షాలకు ప్రమాదాలు జరిగే ప్రమాదం అవకాశాలు ఉంటాయని ఉన్నతాధికారులు ముందసుగా సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని ఆదేశిస్తారు. విద్యుత్ స్థంబాలు విరిగిపోయినా.. పడిపోయినా సిబ్బందిగానీ సంబందిత అధికారులకు గానీ తెలియజేస్తే వెంటనే ఆస్థానంలో పునరుద్దరణ పనులు చేపడతారు.

**జాగ్రత్తలు తప్పనిసరి..**

వానాకాలంలో నేల తడిసిఉండటంతో విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. కావున ప్రజలే జాగ్రత్తగా ఉండాలి. తడిచేతులతో విద్యుత్ పరికరాలను ముట్టుకోవడం, విద్యుత్‌స్థంబాల ఫ్యూజ్‌లు పోతే స్వంతంగా వేసుకోవడం వంటివి చేయరాదు. విద్యుత్‌శాఖ అధికారులకు సమాచారం ఇచ్చిన తర్వాతే రిపేర్ చేయాలి. తడిచేతులతో విద్యుత్ స్విచ్‌లను ఆన్, ఆఫ్ చేయరాదు. ఇంటి బయట ఉండే లైట్లను నీటిలో తడవకుండా చూసుకోవాలి. ఇంటిలో ఫ్యాన్లు మెల్లిగా తిరిగితే అందులో కొంతభాగం వైరింగ్ కాలిపోయినట్లుగా గుర్తించి దాన్ని రిపేర్ చేయించాలి. రేకుల షెడ్లలో కరెంట్‌ను బిగించేటప్పుడు నేరుగా బిగించకుండా పివిసి పైపులు కర్ర బోర్డులను వాడి బిగించాలి.

## హుస్సేన్‌సాగర్‌లో ముగిసిన మాన్‌సూన్ రెగట్టా పోటీలు

**ధరణి, మల్లేష్ జోడి, దీక్షతలకు స్వర్ణాలు**

**7బంగారు, 6రజతాలు, 3 కాంస్య పథకాలు సాధించిన తెలంగాణ సెయిలర్లు**



వివిధ విభాగాల్లో పథకాలు సాధించిన బాలబాలికలు, స్వర్ణం గెలుపొందిన ధరణి - మల్లేష్ జోడి



హైదరాబాద్, జూలై 23,ప్రభాతవార్త: మాన్‌సూన్ రెగట్టా జాతీయ ర్యాంకింగ్ సెయిలింగ్ ఛాంపియన్‌షిప్ షిప్ చివరి రేసుల్లో అద్భుతంగా పోరాడిన తెలంగాణకు చెందిన ఇద్దరు అమ్మాయిలు ధరణి లావేటి, దీక్షిత కొమరవెల్లి బంగారు పతకాలు సొంతం చేసుకున్నారు. అండర్ 19 ఇంటర్నేషనల్ క్లాస్ మిక్స్‌డ్ విభాగంలో ధరణి లావేటి -మల్లేష్ వడ్ల జంట ఆదివారం జరిగిన చివరి రేస్‌లో నేరుగా విజయం సాధించి స్వర్ణం సాధించింది. ఇక అండర్ 19 అప్టిమిస్ట్ బాలికల విభాగంలో దీక్షిత కొమరవెల్లి గట్టిపోటీ ఎదురైనప్పటికీ చివరి రేసులో 5వస్థానం సాధించిన ఆమె సమీప ప్రత్యర్థిపై ఒక్కపాయింట్ తేడాతో గెలిచింది. దాంతో సికింద్రాబాద్ క్లబ్ రెగట్టా తర్వాత ఈజాతీయ ర్యాంకింగ్ ఈవెంట్‌లో మరో స్వర్ణం సాధించింది. బాలుర విభాగంలో శనివారమే స్వర్ణం ఖాయం చేసుకున్న మధ్యప్రదేశ్‌కు చెందిన ఏకలవ్య బాతం 12వ రేసులో మరోస్పష్టమైన విజయంతో తన విజయాన్ని మరింత పటిష్టం చేసుకున్నాడు. ఎన్‌బిఎస్‌సి గోవాకు చెందిన శరణ్య జాదవ్, అజయ్ గజ్జి వరుసగా రజతం, కాంస్యం సాధించారు. పోటీల తర్వాత మాట్లాడిన దీక్షిత ముంబైలో జరగబోయే తదుపరి నేషనల్స్‌లో గెలవాలని ప్రణాళికలు రచిస్తున్నానని, అందుకోసం వారంలో ప్రాక్టీస్ ప్రారంభిస్తానని చెప్పింది. దీక్షిత ,ధరణి ఈస్థాయిలో ప్రదర్శనను కొనసాగిస్తే జాతీయ జట్టులో ఇద్దరికీ స్థానం ఖాయమే అనొచ్చు. ఇక ఈటోర్నీలో అన్ని విభాగాల్లో కలిసి తెలంగాణ సెయిలర్లు ఏడు స్వర్ణాలు, ఆరు రజతాలు, మూడు కాంస్యలు గెలిచారు. దీంతో తెలంగాణ సెయిలింగ్ సంఘం అధ్యక్షులు డాడీ బోటే సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ సెయిలర్లు చాలా నెలలపాటు కష్టపడి ఈసీజన్‌లో అద్భుతంగా రాణించారన్నారు. అంతకుముందు సర్జన్ వైస్ అడ్మిరల్, విఎస్ఎమ్ఆర్టీ సారిన్ చివరి రేసును జెండా ఊపి ప్రారంభించారు. యువ నావికులతో విలువైన సమయాన్ని వెచ్చించారు. కఠోర శ్రమ, నిబద్ధత, పట్టుదల మాత్రమే పతకాలు గెలుచుకునే ప్రదర్శనలకు దారితీస్తాయంటూ వారిని ప్రోత్సహించారు. సంజీవయ్య పార్క్ నెక్లెస్‌రోడ్‌లోని యాచ్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ప్రాంగణంలో బహుమతి ప్రధానోత్సవానికి ఆమెతోపాటు ఏవీఎస్ఎమ్, వీఎస్ఎమ్ పర్సనల్ ఇండియన్ నేవీ ఛీఫ్ వైస్ అడ్మిరల్ కృష్ణస్వామి నాథన్ గౌరవ అతిధిగా హాజరయ్యారు.

## ఘనంగా బాలగంగాధర్ తిలక్ జయంతి



బాల గంగాధర్ తిలక్ జయంతి సందర్భంగా పూల మాలలు వేసిన ప్రధాన కార్యదర్శి డాక్టర్ భగవంత్‌రావు, మాజీ కార్పొరేటర్ మెట్టు వైకుంఠం

గోషామహల్,జూలై 23 ప్రభాతవార్త: భాగ్యనగర్ గణేష్‌ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతియేటా మాదిరిగానే ఈ యేడుకూడా బాలగంగాధర్ తిలక్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం భర్తన్ బజార్ చౌరస్తాలో ఉన్న బాలగంగాధర్ తిలక్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. బహేతి భవన్‌లోని సమితి కార్యాలయాన్ని వినాయక పూజలను చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ భగవంత్‌రావు మాట్లాడుతూ సెప్టెంబర్ 19వ తేదిన వినాయక చవితి ప్రారంభమై సెప్టెంబర్ 28వ తేదిన నిమజ్జనం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఉచిత విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు అశోక్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు మెట్టు వైకుంఠం,పి.మమత సంతోష్‌గుప్త, వై.కృష్ణ,మాజీ డిప్యూటి మేయర్ సుబాష్‌చందర్‌జీ, ఉత్సవ సమితి ప్రతినిధులు మహేందర్, నటరాజ్ నామ్‌దారి,రఘునందన్‌యాదవ్, ఓంప్రకాష్ బిస్వా,బంగారు సుదీర్‌కుమార్, శ్రీరామ్‌వ్యాస్ వందలాది మంది ఉత్సవ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

## సంస్కృతి, సాంప్రదాయాలకు నిదర్శనం బోనాలు: దేప భాస్కర్‌రెడ్డి

సరూర్‌నగర్, జూలై 23 ప్రభాతవార్త: తెలంగాణలో బోనాలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి అన్నారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని గుర్రంగూడలో ఆదివారం జరిగిన పోచమ్మ బోనాలకు ఆయన హాజరై స్థానిక కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి, పందుల వెంకటేశ్‌గౌడ్‌ల ఆ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పండుగలు ఐక్యతా భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను రక్షిస్తూ భావి తరాలకు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ జక్కిడి శ్రీనివాస్‌రెడ్డి, సామిడి గోపాల్‌రెడ్డి, మన్న రవికుమార్, తలాటి రమేష్ నేత, గుర్రం విజ్ఞాన్‌రెడ్డి, లింగారెడ్డి, స్వామి నాయక్, సంతోష్‌గౌడ్, బాలకృష్ణ, శివ, సిద్దేశ్వరచారి, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా ఐఎంటి స్నాతకోత్సవ వేడుకలు



స్నాతకోత్సవం వేడుకల్లో పాల్గొన్న ఐఎంటి విద్యాసంస్థ విద్యార్థులు

హైదరాబాద్, జూలై 23,ప్రభాతవార్త: ఐఎంటి హైదరాబాద్ తమ క్యాంపస్‌లో శనివారం సంస్థ స్నాతకోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించింది. డైరెక్టర్ డాక్టర్ కె.శ్రీహర్షరెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా డాక్టర్ రెడ్డీస్ ఛైర్మన్ సతీష్‌రెడ్డి హాజరయ్యారు. ముఖ్యఅతిధి డా.సతీష్‌రెడ్డి మాట్లాడుతూ తాను కెమికల్ ఇంజనీరింగ్ చదివి రసాయన శాస్త్రవేత్తగా పనిచేసినప్పటికీ ,తన సుదీర్ఘ కెరీర్‌లో వివిధ నిర్వాహణ పాత్రలు పోషించనన్నారు. తన కెరీర్‌లో తెలుసుకున్న అంశాలను అనుభవాలను విద్యార్థుల తో పంచుకుంటున్నానని వెల్లడించారు. ప్రతి విద్యార్థి ఉజ్వల భవిష్యత్‌ను పొందాలని ఆయన ఆకాంక్షించారు. డాక్టర్ శ్రీహర్షరెడ్డి తన వార్షిక నివేదిక సమర్పిస్తూ ఈ విద్యాసంవత్సరంలో విద్యార్థులు సాధించిన విజయాలను వెల్లడించారు. గ్లోబల్ ఇమ్మర్షన్ ప్రోగ్రామ్ గురించి మాట్లాడుతూ ఫ్రాన్స్ ,సింగపూర్, జర్మనీ, యునైటెడ్ స్టేట్స్‌వంటి దేశాలల్లో విభిన్న సంస్కృతులు, విలువలు ,వ్యాపార పద్దతులకు విద్యార్థులు తెలుసుకునేందుకు వినూత్నమైన కార్యక్రమం ప్రారంభించామన్నారు. డిఈషా,బార్‌క్లేస్ ,యాక్సెంచర్‌తో సహా దాదాపు 68 కంపెనీలు నియామకాల కోసం క్యాంపస్ సందర్శించి ప్లేస్‌మెంట్ కల్పించారని తెలిపారు. ఈ విద్యాసంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పథకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంటి హైదరాబాద్ బిజినెస్ స్కూల్ ఛీఫ్ మెంటర్ కమల్‌నాథ్, అకాడమిక్స్ డీన్ ఆడక్టర్ చక్రపాణి చతుర్వేది తదితరులు పాల్గొన్నారు.

## మంగళంపల్లి బాలమురళీకృష్ణకు సంగీత నృత్య నీరాజనం



పురస్కారగ్రహీతలైన కళాకారులతో డా. ఎం.శ్రీనివాసరావు తదితరులు

నాంపల్లి, జూలై 23 ప్రభాతవార్త : ప్రాచీనకాలం నుండి భారతీయ శాస్త్రీయ సంప్రదాయ సంగీత నృత్యకళలు ఎంతో ప్రాముఖ్యతను, ప్రాచుర్యం, పేరుప్రఖ్యాతులను సంతరించుకొని వైవిధ్యభరితంగా విరాజిల్లుతూ మన సంస్కృతికి నిలువెత్తు నిదర్శనంగా విరాజిల్లుతూ వస్తున్నాయని, కళలను, కళాకారులను ప్రోత్సహించి కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ప్రవచనకర్త డా. మైలవరపు శ్రీనివాసరావు అందుకు సంస్కృతి కళాధార పేరున విశేషకృషి చేస్తున్న సంస్కృతి కార్పొరేట్ సర్వీసెస్, సురభి అకాడమీల నిర్వాహకులు, గురువులను, పూర్తి సహకారమందిస్తున్న తల్లిదండ్రులు, విద్యార్థులను ఎంతగానో అభినందించారు. విశ్వవిఖ్యాత గాయకుడు పద్మవిభూషణ్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ స్మారకార్థం సంస్కృతి కార్పొరేట్ సర్వీసెస్, శ్రీ సురభి అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో ఉదయం 9నుండి రాత్రి 9గంటల వరకు 15మంది గురువుల పర్యవేక్షణలో 170మంది కళాకారుల శాస్త్రీయ సంప్రదాయ సంగీత నృత్య ప్రదర్శనలతో సంస్కృతి కళాధార 2023 శీర్షికన ఘనంగా సంగీత నృత్యకళా నివాళులర్పించారు.

## రాష్ట్రాభివృద్ధి కోసం కెటిఆర్ కృషి : మంత్రి తలసాని



మంత్రి తలసాని నివాసంలో జయహో రామన్న సాంగ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

అడ్డగుట్ట,జూలై 23 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో నూతన పరిశ్రమలు, ఐటీ రంగం అభివృద్ధికి రాష్ట్ర మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటిఆర్) ఎంతో కృషి చేస్తున్నారని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఎన్.ఆర్.ఐ. చాడ సృజన్ రెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన జయహో రామన్న సాంగ్‌ను రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదివారం మారేడ్‌పల్లిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ సింప్లింగ్ సిటీతో ఉంటూ పక్కా ప్లాన్‌తో పనిచేస్తూ కేటిఆర్ ప్రత్యేక గుర్తింపును సాధించారన్నారు. పట్టుదల,కృషి లక్ష్యాలను సాధించడంలో యువతకు కేటిఆర్ ఆదర్శనీయమన్నారు. కేటిఆర్ దేశ విదేశాల్లో విస్తృతంగా పర్యటించి రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేలా కృషి చేశారన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలు పొందిన గొప్ప నాయకుడు కేటిఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ అనీల్ కుమార్, ప్రకాశ్, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి, ఎన్. ఆర్.ఐ.మహేశ్ గుప్త పాల్గొన్నారు.

## సేవా దృక్పథంతో ప్రజలకు అన్ని వేళల అందుబాటులో..



మోతీనగర్‌లో జరిగిన లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఎ లైన్స్ క్లబ్ బంజారాహిల్స్ 51 వ అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న కెల్లా వెంకట్రావు

యూసుఫ్‌గూడ, జూలై 23, ప్రభా తవార్త : సేవా దృక్పథంతో ప్రజలకు అన్ని వేళల అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్న లయన్ కెల్లా వెంకట్రావు అధ్యక్షునిగా నియమించ బడటం అభినందనీయమని ఇన్స్టా లేషన్ ఆఫీసర్ పిడిజి లయన్ డాక్టర్ రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మోతీనగర్‌లోని బాంకెట్ హాల్‌లో జరిగిన సమావేశంలో వివేకానందనగర్ కు చెందిన కెల్లా వెంకట్రావును లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఎ లయన్స్ క్లబ్ బంజారాహిల్స్ 51వ అధ్యక్షునిగా నియమించబడ్డారు. ఈసందర్భంగా ప్రమాణ స్వీకారం జరిగింది. దీనికి ముఖ్య అతిధిగా డాక్టర్ రాజ్‌గోపాల్‌రెడ్డి పాల్గొని ప్రమాణ స్వీకారం చేయించారు. ఈకార్యక్రమంలో ప్రత్యేక నిధులుగా ఆర్గనైజేషన్ హబీబ్ సుల్తాన్ ఆలీ, సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ లయన్ మహేంద్ర కుమార్ రెడ్డి, రీజన్ 5చైర్‌పర్సన్ లయన్ రోనంకి జగన్నాథం, జోన్‌చైర్ పర్సన్ గోపాలకృష్ణ, ఈవెంట్ చైర్ పర్సన్ లయన్ సిహెచ్ సత్యనారాయణ, క్లబ్ నిర్వాహకులు లయన్ టివి సుబ్బారావు, లైన్స్ క్లబ్ బంజార హిల్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో పొత్తులుండవు.. 119 స్థానాలకు పోటీ చేస్తాం

### తెలంగాణ సమాజ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పి.వినయ్ కుమార్



జెండా ఆవిష్కరణలో పాల్గొన్న వినయ్ కుమార్

కూకట్‌పల్లి, జులై 23, ప్రభాతవార్త : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ సమాజం కాంగ్రెస్ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని, ఏ పార్టతోను పొత్తులుండవని ఆ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పి. వినయ్ కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ చేస్తామని ఆయన అన్నారు. ఫిల్మ్‌నగర్‌లోని ప్రశాషన్ నగర్‌లో తెలంగాణ సమాజ కాంగ్రెస్ జండాను ఆదివారం ఆవిష్కరించిన అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయాన్ని ఆదివారం వినయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ అత్యంత వేగంగా నిర్వహిస్తున్నామని, క్షేత్రస్థాయిలోకి పార్టీని తీసుకెళ్ళడమే తరువాయన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలను బద్దలు కొట్టడానికే తమ పార్టీ ఆవిర్భవించిందని, బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలే లక్ష్యంగా పని చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ఎస్సిని ముఖ్యమంత్రిని చేస్తానని ముఖ్యమంత్రి కెసిఆర్ మాట తప్పితే, ఎస్టిని ముఖ్యమంత్రిని చేస్తానని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నాటకాలాడుతున్నారని, బడుగు బలహీన వార్గల అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేయటమే తెలంగాణ సమాజ కాంగ్రెస్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 60శాతం జనాభా ఉన్న బిసిల పేరెత్తడానికే తెలంగాణ ప్రధాన పార్టీలు భయపడుతున్నాయని అన్నారు. రాష్ట్రం కోసం కొట్లాడిన ఉద్యమకారులు, అమరుల కుటుంబాలను ముఖ్యమంత్రి పట్టించుకోవడంలేదని ఆయన వాపోయారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవడానికి ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నరహరి, రామక్రిష్ణ, వెంకట్‌రెడ్డి, గౌతమ్, గంగాధర్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్ బిలాల్ ఆధ్వర్యంలో ఆదివారం గోషామహల్‌లోని పార్టీ కార్యాలయంలో మైనార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రికెసిఆర్ మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలు చేసిన గొప్ప నాయకుడన్నారు.

## నియోజకవర్గం ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలిబి ఎమ్మెల్యే ముఠాగోపాల్



పాల్గొన్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, గుండు జగదీశ్ బాబు

చిక్కడపల్లి, జూలై 23 ప్రభాతవార్త: చిక్కడపల్లి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బోనాలు ఉత్సవాలు సంఘం అధ్యక్షుడు గుండు జగదీశ్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథులుగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గం ప్రజలందరు సుఖసంతోశాలతో ఉండాలని, అమ్మవారిని వేడుకున్నారు. బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహ, కామారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ పాక జ్ఞానేశ్వరి, రవిప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ముఠాపద్మానరేశ్, అరుణజయేందర్‌బాబు, మత్స్యకార సంఘం నాయకులు లెల్లెల బాలకృష్ణ, కొప్పు పద్మ, గంగతెపోత్సవ కమిటీ అధ్యక్షుడు మహేందర్‌కుమార్, గంగపుత్ర సంఘం నాయకులు ఎం.వినోద్, ఎన్.వెంకటేశ్, పి.యాదగిరి, కె.నరసింహ, అంజయ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు పెద్దపల్లి సుజాత, ప్రధాన కార్యదర్శి గుండు ధనలక్ష్మి, సుమలత, భారతతి, రాధాదేవి, బిఆర్ఎస్ నేతలు ముఠానరేశ్, రవిశంకర్ గుప్త, గడ్డమీది శ్రీనివాస్, పిఎస్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి : మర్రిరాజశేఖర్ రెడ్డి



ఈస్ట్ మారేడ్‌పల్లి దేవాలయంలో పూజలు చేసస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి

కంటోన్మెంట్,జూలై 23 ప్రభాతవార్త: మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలని, అదే విధంగా అమ్మవారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి, కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు మాజీ కార్పొరేటర్ లాస్య నందిత, బోయిన్‌పల్లి మార్కెట్ చైర్మన్ హరిక ఆనంద్‌లు తెలిపారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని మోండా డివిజన్‌లోని ఈస్ట్ మారేడ్‌పల్లి పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన బోనాల వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, నళిని కిరణ్, పార్ యరసాని శ్యామ్,భాగ్యశ్రీ, బిఆర్ఎస్ నేతలు ముప్పిడి మధుకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను మార్కెట్ డైరెక్టర్ బత్తుల నారాయణ, బిఆర్ఎస్ నేతలు పరశరామ్, నర్సింగ్, ఎస్.రాము, మేకల చందర్‌లు పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## గిరిగిరి గడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటుల

నార్సింగి, జూలై 23 ప్రభాతవార్త : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని గిరిగిగడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గంను ఆదివారం ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ముఖ్య సలహాదారులుగా వెంకటేష్ యాదవ్, శ్రీకాంత్‌రావ్, అధ్యక్షులుగా డి.పద్మారావ్, ఉపాధ్యక్షులుగా విఠలాచారి, శాంసన్, కార్యదర్శిలుగా విజయ్, ప్రభుదాస్, సంయుక్త కార్యదర్శులుగా మహేందర్, దేవేందర్, కోశాధికారిగా సహదేవ్ నాయుడు, స్వరూప్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా సురేష్‌రెడ్డి, శ్రీనివాస్, సంజీవ, మహేష్‌గౌడ్, షఫీ, మహిళా కార్యదర్శులుగా లక్ష్మమ్మ, సభ్యులుగా లింగారెడ్డి, రవి కుమార్, లక్ష్మణ్, నాగేష్, బాలకృష్ణ, రమేష్, చెన్నారాం, జంగయ్య, శ్రీనాథ్, సోను, ఆనంద్, నజీర్, సత్యనారాయణ, శ్రీనివాస్, రాజేష్, నిరంజన్, యాదయ్య, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీరప్ప బోనాల ఉత్సవాలు

ఎల్.బి.నగర్, జూలై 23 ప్రభాతవార్త : ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్ కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప దేవాలయం బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్దలతో నిర్వహించారు. బోనాల ఉత్సవాల్లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలలో వారు డోలు వాయించారు.ఈ కార్యక్రమంలో కురమ సంఘం పెద్దలు చంద్రయ్య, ఐలయ్య, నర్సింహ, మస్న రవికుమార్,తలాటి, రమేష్ మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జ్ఞానేశ్వర్‌యాదవ్, శేఖర్‌ముదిరాజ్, శ్రావణ్‌కురుమ, శ్రీధర్, విజయ్, టైగర్ శివ, విప్లవరెడ్డి,అనిల్‌రెడ్డి, కార్తీక్ దయాకర్, సాయికుమార్, మహేష్, గణేష్, అనిల్ పాల్గొన్నారు.

## బిఎంఆర్ ఎస్టేట్ అధ్యక్షునిగా రాజుగుప్తా

ఎల్.బి.నగర్, జులై 23 ప్రభాతవార్త : చైతన్యపురి డివిజన్ ప్రభాత్‌నగర్‌లోని బిఎంఆర్ ఎస్టేట్ అధ్యక్షునిగా రాజుగుప్తా ఆదివారం నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎస్టేట్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

## మణిపూర్ మారణహోమానికి క్రైస్తవుల నిరసన ప్రదర్శన



అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన చేస్తున్న క్రైస్తవులు

సైఫాబాద్, జులై 23 ప్రభాతవార్త: మణిపూర్‌లో జరిగిన మారణహోమంకు నిరసనగా వందలాది మంది క్రైస్తవులు ఆదివారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేశారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రధాని నరేంద్రమోదీ, బిజెపికి వ్యతిరేకంగా రోడ్డు మీదకు వచ్చి నినాదాలు చేశారు. మోదీ, బిజెపి, ఆర్ఎస్ఎస్ హటావో దేశ్‌కు బచావో వంటి నినాదాలతో ఆప్రాంతమంతా దద్దరిల్లింది. భక్తిగీతాలను అలపించారు. తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్స్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్, ట్విన్ సిటిస్ పాస్టర్స్ ఫెల్లోషిప్ ఆధ్వర్యంలో ఈ నిరసన ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ క్రైస్తవ మత బోధకుడు కె.ఎ.పాల్ మాట్లాడుతూ మణిపూర్‌లో మారణహోం జరుగుతుంటే మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా పట్టించుకోకపోవడం సిగ్గుచేటని నిశితంగా విమర్శించారు. ఆదివాసీ అమ్మాయిలను నగ్నంగా చేసి ఊరేగేస్తుంటే కేంద్రం ఎం చేస్తున్నదని ప్రశ్నించారు. బిజెపికి హటావో, మోదీకి హటావో, ఆర్ఎస్ఎస్‌కి హటావో అని నినాదించారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి, కేంద్రంలోనూ, తెలంగాణలోనూ చిత్తుచిత్తుగా ఓడిస్తామని ఆయన హెచ్చరించారు. క్రైస్తవులు, ముస్లింలు, హైందవులంతా ఒక్కటేనని స్పష్టం చేశారు. మణిపూర్‌లో జరిగిన సంఘటనలను చూసి ప్రపంచమంతా నివ్వేరపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అక్కడ ఉన్న బిజెపి ప్రభుత్వానికి మోదీ వత్తాసు పలుకుతున్నారని, అందుకే అక్కడ మారణ హోమం జరిగిందని, ఆనేక మంది చనిపోయారని, అమాయకులైన ఆదివాసీ క్రైస్తవులపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని, ఈ సంఘటనలను అందరూ ఖండించాలని కె.ఎ.పాల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యునైటెడ్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.సాల్మన్‌రాజు, ప్రముఖ క్రైస్తవ నాయకుడు స్లివ్ గెలిలియా తదితరులు పాల్గొన్నారు.



కిషన్‌రెడ్డిని సత్కరించిన దామోదర్‌రెడ్డి

## బిజెపిని అధికారంలోకి తీసుకువచ్చేందుకు అందరు కృషి చేయాలి

హైదరాబాద్, జులై 23 ప్రభాతవార్త: కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భాన్ని పురస్కరించుకుని బిజెపి రాష్ట్ర నాయకులు, సీనియర్ న్యాయవాది చల్లా దామోదర్‌రెడ్డి, పలువురు నాయకులు ఆయన్ని ఆదివారం నాడిక్కడ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బిజెపిని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు టి.గోవర్దన్‌రెడ్డి, టి.ఇంద్రారెడ్డి, కె.రవీందర్‌రెడ్డి, ఆనంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలగంగాధర్ జయంతి



బాలగంగాధర్ తిలక్ విగ్రహానికి నివాళులు అర్పించిన ప్రముఖులు

హైదరాబాద్, జులై 23 ప్రభాతవార్త: బేగంబజార్‌లోని బేతిభవన్‌లో గణేష్ ఉత్సవ సమితి కార్యాలయం ప్రారంభోత్సవం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి చైర్మన్ భగవానరావుతోపాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.రామన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలగంగాధర్‌తిలక్ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూల మాలవేసి వారు ఘనంగా నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ తిలక్‌సమాజానికి, దేశానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. స్వరాజ్యం తన జన్మహక్కు అని ప్రకటించి దేశస్వాతంత్ర్య ఉద్యమాన్ని శివాజీ, శ్రీగణేష్ ఉత్సవాల ద్వారా దేశ ప్రజల ఐక్యతను ఏకతాటిపై తీసుకువచ్చారని వారు గుర్తు చేశారు.

## పరిసర ప్రాంతాల్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలి : ఎమ్మెల్యే మాధవరం



క్యాంప్ ఆఫీస్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవరం

కెపిహెచ్‌బి కాలనీ, జులై 23, ప్రభాతవార్త : ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పరిసర ప్రాంతాల్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని అధికారులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. కూకట్‌పల్లి మెట్రో పార్క్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఎమ్యెల్యే క్యాంప్ ఆఫీస్‌ను ఆదివారం ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అధికారులతో కలిసి పరిశీలించారు. అలాగే బిల్డింగ్‌లోని కొన్ని మార్పులు చేర్పులను నిర్మాణదారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాంప్ కార్యాలయం చుట్టూ ఆహ్లాదకరమైన మొక్కలు పెంచాలని తెలిపారు. అతి త్వరలోనే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసును ప్రారంభిస్తామని అన్నారు.

## మారణ హోమానికి ప్రధాని బాధ్యత వహించాలి

సైఫాబాద్, జులై 23 ప్రభాతవార్త: మణిపూర్‌లో జరిగిన మారణహోమానికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ప్రధాని నరేంద్రమోదీ, రాష్ట్ర సిఎం తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. మణిపూర్‌లో గత మూడు నెలలుగా ఆదివాసీ కుకిలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు, నగ్నంగా ఊరేగింపులు నిర్వహించడం జరుగుతుంటే అక్కడి బజెపి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఎంచేస్తున్నదని ప్రశ్నించారు. తక్షణమే ఆదివాసీ కుకి ప్రజలకు ప్రధాని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రాణాలను కోల్పోయిన కుటుంబాలను, దాడులకు గురైనవారిని ప్రభుత్వం అదుకోవాలని, ఆ రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.

## హక్కులను సాధించడమే లక్ష్యంగా బ్రాహ్మణులు పనిచేయాలి



సమావేశంలో పాల్గొన్న సమాఖ్య ప్రతినిధులు చక్కిలం సుధాకర్ తదితరులు

సైఫాబాద్, జులై 23 ప్రభాతవార్త: లోక కళ్యాణం కోసం కృషి చేసే బ్రాహ్మణులు హక్కులు, సమస్యలు ఐక్యంగా సాధించుకోవాల్సిన అవసరం ఉదందని బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఛైర్మన్ చక్కిలం సుధాకర్ పిలుపునిచ్చారు. బ్రాహ్మణుల ఐక్యతతోనే అన్ని సాధ్యమవుతాయని చెప్పారు. సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం శ్రీనగర్ కాలనీలోని శ్రీవేంకటేశ్వర కళ్యాణ మండపంలో సమాఖ్య 22వ రాష్ట్ర స్థాయి వివాహ పరిచయ వేదిక కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. నిరుపేద బ్రాహ్మణులను పభుత్వంతోపాటు అభివృద్ధి చెందిన బ్రాహ్మణులు అదుకోవాలని విజ్ఞప్తి చేశారు. హక్కులను సాధించడమే లక్ష్యంగా పెట్టుకుని బ్రాహ్మణులు పనిచేయాలని సూచించారు. అంతకు ముందు ఆయన వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షుడు ప్రభాకర్‌రావు, గౌరవ అధ్యక్షుడు అన్నదానం సత్యనారాయణమూర్తి, ప్రధాన కార్యదర్శి కూచి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## సినారె పురస్కారాల ప్రదానం

రవీంద్రభారతి, జులై 23 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో సీల్‌వెల్ కార్పొరేషన్, శృతిలయ ఆర్ట్స్ అకాడమీ, నివేదిక ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో విశ్వవిఖ్యాత కవి, రచయిత పద్మవిభూషణ్ డా. సి.నారాయణరెడ్డి 92వ జయంతి వేడుకలు; పలువురు ప్రముఖులకు సినారె పురస్కారాల ప్రదానోత్సవంతోపాటు సీల్‌వెల్ సినీసుస్వరాలు శీర్షికన నవరస గాయని ఆమని నేతృత్వంలో వర్ధమాన గాయకులచే భలే మంచిరోజు పేరున దాశరథి, సినారెల అలనాటి ఆణిముత్యాల్లాంటి పాటలతో చిత్రగీతమాలిక కార్యక్రమాలు ఈ నెల 26 బుధవారం ఉదయం 9నుండి రాత్రి 9గంటల వరకు పెద్దయెత్తున నిర్వహిస్తున్నట్లు సీల్‌వెల్ సీఎండి బండారు సుబ్బారావు, శృతిలయ బి.భీమ్‌రెడ్డి, ఆమని, నివేదిత సుభాష్‌లు మీడియాకు తెలిపారు. ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి సభాధ్యక్షతన జరుగనున్న ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీష్‌రావు, విశిష్ట అతిథులుగా కోలేటి దామోదర్‌గుప్తా, తాటికొండ పట్టాభి, మహ్మద్‌రఫీ హాజరుకానున్నారు.

## శ్రీమహాలక్ష్మి సువర్ణ యంత్రార్చన



కార్యక్రమాల్లో పాల్గొన్న దేవాలయం ప్రతినిధులు

ఎల్.బి.నగర్, జులై 23 ప్రభాతవార్త : ఆర్కేపురం డివిజన్ వాసవికాలనీలోని శ్రీఅష్టలక్ష్మి దేవాలయంలో ఆదివారం శ్రీమహాలక్ష్మి సువర్ణ యంత్రార్చన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అధిక శ్రావణం పంచమి సందర్భంగా అమ్మవారి తిరునాక్షత్రం సందర్భంగా దేవాలయం ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ఫౌండర్ చైర్మన్ గౌరిశెట్టి చెంద్రశేకర్, చైర్మన్ సోమా సురేష్. ప్రధానకార్యదర్శి గంప జగన్, కోశాధికారి అయిత అంజయ్యగుప్త, నగమల్ల శ్రవణ్‌కుమార్, దేవాలయ పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డు తొలగించాలి : స్థానికుల ధర్నా

### దుర్వాసన, పొగ, దోమలతో అవస్థలు పడుతున్నాం



హైదర్షాకోట్ లోని డంపింగ్ యార్డును తొలగించాలని ఆందోళన చేస్తున్న స్థానిక ప్రజలు

నార్సింగి, జూలై 23 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్‌లో ఉన్న డంపింగ్ యార్డు స్థానికుల పాలిట శాపంగా మారింది. 30.కాలనీలకు చెందిన చెత్తను ఇక్కడ వేసి వెళ్తుండడం, సకాలంలో లిఫ్ట్ చేయకపోవడంతో దుర్వాసనతో పాటు ఈగలు, దోమలు విపరీతంగా వృద్ధి చెందుతున్నాయి. చికెన్,మటన్ సెంటర్ల నుంచి తెచ్చిన వ్యర్థాలు, ఆవులు, గేదెలు, కుక్కలు, పిల్లుల శవాలన్నింటిని తీసుకు వచ్చి ఇక్కడ వేస్తుండడంతో అవి కుళ్లి దుర్వాసనను వెదజల్లుతున్నాయి. గత వారం నుంచి కురుస్తున్న వర్షాల వలన చెత్త అంతా కుళ్లి భరించలేని వాసన వస్తుండడంతో పక్కనే ఉన్న కాలనీల ప్రజలు ఇళ్లల్లో ఉండలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈగలు, దోమలు వేలల్లో వచ్చి మా ఇళ్లపై దాడి చేస్తున్నాయని పేర్కొంటున్నారు. దోమల కాటు వలన మా శరీరలన్నీ తూట్లు పడుతున్నాయని, పెద్ద పెద్ద దద్దుర్లు వస్తున్నాయని, ప్రతీ ఇంట్లో ఇప్పుడు పేషంట్లు ఉన్నారని వాపోయారు. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, బోధకాలు వంటి వ్యాధులు దోమల కాటు వలన వస్తాయని, ఈ దోమలు అపరిశుభ్ర వాతావరణం వలన వృద్ధి చెందుతాయని తెలిసినా సంబంధిత అధికారులు ఎందుకు డంపింగ్ యార్డును తొలగించడం లేదని బాధిత ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అనేకమార్లు మున్సిపల్ కమిషనర్ దృష్టికి ఈ డంపింగ్ యార్డు సమస్యను తీసుకెళ్లినా ఆయన పట్టించుకోవడం లేదని, ఇప్పుడు అప్పుడంటూ మాట దాట వేస్తున్నారని స్థానికులు ఆరోపించారు. డంపింగ్ యార్డును తరలించేంత వరకు తాము నిత్యం ఇక్కడే కూర్చుని ధర్నా చేస్తామని స్థానికులు స్పష్టం చేశారు. స్థానికుల ధర్నాకు కార్పోరేటర్ షాపురం శ్రీనాథ్‌రెడ్డి మద్దతు తెలిపారు. వంద మంది స్థానిక ప్రజలు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

### వెంటనే తొలగించాలి : శ్రీనాథ్‌రెడ్డి

హైదర్షాకోట్‌లోని డంపింగ్ యార్డును వెంటనే తొలగించాలని బండ్లగూడ జాగీర్ కార్పోరేటర్ షాపురం శ్రీనాథ్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ డంపింగ్ యార్డు వలన స్థానిక ప్రజలు నిత్యం నరక యాతన పడుతున్నారన్నారు. ఏ రోజు చెత్తను ఆ రోజు ఎత్తివేయిస్తామని చెప్పిన అధికారులు మాట తప్పారని పేర్కొన్నారు. గతంలో నాలుగైదు మార్లు ఈ సమస్యపై కమీషనర్‌ను కలిస్తే త్వరలోనే తొలగిస్తామని కాలయాపన చేస్తున్నారని, స్థానికులు చేస్తున్న ధర్నాలో నేను కూడా పాల్గొంటానని స్పష్టం చేశారు.



## రోటరీ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ వెస్ట్ అధ్యక్షులుగా వర్ధమాన్ జైన్

మెహిదీపట్నం, జులై 23, ప్రభాతవార్త : రోటరీ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ వెస్ట్ సభ్యులు తమ 20వ నూతన సభ్య స్థాపన కార్యక్రమాన్ని ఆదివారం మెహి దీపట్నంలోని జి.పుల్లారెడ్డి పాఠశాల లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ బుసిరెడ్డి, గౌరవ అతిథిగా అసిస్టెంట్ గవర్నర్ మాడిశెట్టి శ్రీహరి, అధ్యక్షులు వర్ధమాన్ జైన్, సెక్రటరీ ప్రవీణ్, మాజీ అధ్యక్షురాలు డాక్టర్ సరోజినిలు హాజరై జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం రోటేరియన్ వర్షా జైన్ ప్రార్థనా గీతాన్ని ఆలపించారు. అనంతరం వారు మాట్లాడుతూ..ప్రస్తుత ప్రెసిడెంట్ రోటేరియన్ వర్ధమాన్ జైన్ ఈ 20 సంవత్సరాల క్లబ్ చరిత్రలో అతి పిన్న వయస్సుగలవారని కొనియాడారు. రోటరీ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ వెస్ట్ వారు చేస్తున్న మంచి పనిని భవిష్యత్తులో కూడా ఇలాగే కొనసాగించాలన్నారు. వెనకబడిన వారికి సేవ చేసే సంప్రదాయాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్స్ రోటరీ జిల్లా 3150 జిల్లా గవర్నర్ కొత్త సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం అత్యుత్తమ రోటేరియన్ మరియు అవెన్యూ ఆఫ్ సర్వీస్ అవార్డుల విజేతలను జిల్లా అవార్డుల విజేతలను సత్కరించారు.

## అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**బీఆర్ఎస్ నాయకులు శ్రీగణేష్**


దండు మారెమ్మ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కంటోన్మెంట్ నియోజకవర్గం బీ ఆర్ ఎస్ నాయకులు శ్రీగణేష్

బేగంపేట జులై 23,ప్రభాతవార్త : బోనాల జాతర సందర్భంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బాలంరాయి దండు మారెమ్మ ఆలయంలో ఆదివారం కంటోన్మెంట్ నియోజకవర్గం బీ ఆర్ ఎస్ నాయకులు శ్రీగణేష్ పూజలు నిర్వహించారు. గంగ పుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సాంప్రదాయ జల పందిరి ఊరేగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ బోనాల జాతరంటే గల్లీలన్నీ ఆధ్యాత్మిక శోభతో కళ కళ లాడతాయన్నారు.ప్రతి ఒక్కరూ బోనంతో అమ్మ వారిని దర్శించుకుంటారని,ఈ సందర్భంగా నిర్వహించే తొట్టెల ఊరేగింపు కార్యక్రమాలు ప్రత్యేక శోభను ఇస్తాయన్నారు. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం నాయకులు శ్రీగణేష్ ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాములు,కృష్ణ,గణేష్,ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## షేక్‌స్పియర్ విరచిత సుఖాంత నాటకం స్వప్నవసంతం

**తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి**

రవీంద్రభారతి, జూలై 23 ప్రభాతవార్త : ప్రతీనెలా నాటక ప్రదర్శనతో నాటకప్రియులకు వినోదం కలిగిస్తూ రంగస్థల కళాకారులను ప్రోత్సహిస్తూ అభివృద్ధి ఇతోధికంగా తోడ్పడుతున్న ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసరంజని హైదరాబాద్ ఆధ్వర్యంలో బి స్టూడియో వారి సమర్పణలో ప్రపంచ ప్రఖ్యాత నాటక రచయిత విలియం షేక్‌స్పియర్ విరచిత ఎ మిడ్ సమ్మర్ నైట్స్ డ్రీమ్ ఆధారంగా రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఈ నెల 27 గురువారం రాత్రి 6.45గంటల నుండి స్వప్నవసంతం హాస్యనాటకం ప్రదర్శిస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, రసరంజని అధ్యక్షుడు డా. కె.వి.రమణాచారి తెలిపారు. తెలుగు సేత/అనుసరణ రాజీవ్ వెలిచేటి; జాన్ బషీర్ డిజైన్ అండ్ డైరెక్షన్‌లో రాజుగారి వివాహ ముహూర్తానికి జరిగే సన్నాహాల మధ్య రెండు జంటల కలహకుతూహలమే నడకగా... ఒక ఔత్సాహిక నాటకబృందం రాజుగారి పెళ్లిరోజు వేయబోయే అందరికీ చక్కిలిగింతలు పెట్టించే పిట్టకథాంశంతో ప్రధానపాత్రల్లో నవనీత్, నరేష్, సూర్యరాజ్, వేదారెడ్డి, ప్రదీప్, శ్రావ్య, అనూష, సంజన, శివకృష్ణ, సింధు, శరత్ నటించిన స్వప్నవసంతం నాటకాన్ని అధికసంఖ్యలో రంగస్థలప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి తిలకించి ప్రోత్సహించాలని రమణాచారి కోరారు.

## శ్రేణుల ఐక్యతను చాటిన బిజెపి టిఫిన్ బాక్స్ బైఠక్


టిఫిన్ బాక్స్ బైఠక్‌లో పాల్గొన్న బిజెపి శ్రేణులు

మాధవరం కాంతారావు

కెపిహెచ్‌బి కాలనీ, జులై 23, ప్రభాతవార్త : వందరోజులు ప్రణాళికలో భాగంగా తెలంగాణ రాష్ట్ర బిజెపి శాఖ పిలుపు మేరకు బిజెపి పార్టీ నేతలు, కార్యకర్తలంతా ఒకే పరివారమని చాటేలా, వివిధ అంశాలపై చర్చలు జరిగేలా చేపట్టిన టిఫిన్ బాక్స్ బైఠెక్ ఆదివారం కూకట్‌పల్లి అసెంబ్లీ పరిధిలోని ఎన్.కె.ఎన్.ఆర్ గార్డెన్స్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ పరిధిలోని రాష్ట్రస్థాయి నాయకులు, జిల్లా స్థాయి పదాధికారులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు మాట్లాడుతూ పార్టీ శ్రేణుల్లో వివిధ అంశాలపై సమన్వయంతో పాటు ఆరోగ్యకరమైన చర్చ జరిగిందని, పార్టీ శ్రేణులు ఎవరికి వారే వన భోజనాల మాదిరిగా టిఫిన్ బాక్స్‌లు తెచ్చుకుని సహపంక్తి భోజనాలు చేశారన్నారు. ఫోటోలు, వేదిక, బ్యానర్లు, భారీగా భోజనం ఏర్పాట్లు వంటి రాజకీయ హంగు, ఆర్భాటాలేవీ లేకుండా పార్టీ నేతలు, కార్యకర్తలు కలుసుకునేలా వీటి నిర్వహణ జరిగిందన్నారు. కూకట్‌పల్లి అంసెబ్లీ బిజెపి కన్వీనర్ శ్రీకర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పన్నాల హరీష్‌రెడ్డి, అద్వానీ సూర్యారావు, వడ్డేపల్లి రాజేశ్వరారావు, సూర్యప్రకాష్‌రావు, కె.మహేందర్, ప్రీతంరెడ్డి పాల్గొన్నారు.

## మహేశ్వరం నియోజకవర్గ టిడిపి ఇంఛార్జిగా ఎడ్ల మల్లేష్ ముదిరాజ్


నియోజకవర్గ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న తెలంగాణ టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్

సరూర్‌నగర్, జూలై 23 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జిగా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్‌ను తెలంగాణ రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియమించారు. ఆదివారం నియోజకవర్గంలోని జిల్లెలగూడ, మీర్‌పేట్‌లలో టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీ అనంతరం బాలాపూర్ చౌరస్తా సమీపంలోని ఎస్‌ఎల్‌ఎన్‌ఎస్ కాలనీలో నియోజకవర్గ టిడిపి కార్యాలయాన్ని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ప్రారంభించిన అనంతరం ఆయన మల్లేష్ ముదిరాజ్‌ను నియమిస్తూ ప్రకటన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసాని వీరేష్ ముదిరాజ్, ప్రకాష్ ముదిరాజ్, బాలరాజ్, సురేష్, రాజేష్‌రెడ్డి, ముత్యాల వాసు సాగర్, కొమురేష్‌లతో పాటు వందలాది మంది పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలి : మన్నె క్రిషాంక్


అంబేద్కర్ నగర్ నల్లపోచమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న మన్నెక్రిషాంక్ తదితరులు

అడ్డగుట్ట, జూలై 23 ప్రభాతవార్త: ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె క్రిషాంక్ తెలిపారు. ఆషాడమాస బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం కంటోన్మెంట్ నియోజకవర్గంలోని రైల్ నిలయం అంబేద్కర్ నగర్ ఏసిఎస్ నగర్, బాలంరాయి,పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిసిన బోనాల వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాల నిర్వాహకులు క్రిషాంక్‌కు శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## బాలంరాయి దండు మారెమ్మ ఆలయానికి దండు కట్టిన భక్తులు

బేగంపేట జులై 23,ప్రభాతవార్త : డప్పు చప్పుళ్లు,నెత్తిన బోనంతో సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం లోని బాలంరాయి శ్రీదండు మారెమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు దండు కట్టారు.అమ్మ వారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.బోనాల ఉత్సవాల సందర్భంగా అమ్మ వారి ఆలయాన్ని ఆలయ ఈ ఓ శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో సుందరంగా ముస్తాబు చేసారు.రంగు రంగుల పూలు,వివిధ రకాలైన విద్యుద్దీపాలతో ఆలయాన్ని సుందరంగా అలంకరించారు.అమ్మ వారిని దర్శించుకునేందుకు జంట నగరాలలోని వివిధ ప్రాంతాల ప్రజలతో పాటు పలువురు ప్రముఖులు కూడా క్యూ కట్టారు.బోనాల జాతర సందర్భంగా తెల్లవారు ఝామునుంచే అమ్మ వారిని దర్శించుకునేందుకు తెల్లవారు ఝామునుంచే భక్తులు క్యూ కట్టారు. ఆదివారం అమ్మ వారిని దర్శించుకున్న ప్రముఖులలో మంత్రి చామకూర మల్లారెడ్డి,కంటోన్మెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జి మర్రి రాజశేఖరరెడ్డి, మాజీ ఎమ్మెల్యే శంకరరావు,జీహెచ్ ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, బేగంపేట కార్పొరేటర్ టి.మహేశ్వరి, కంటోన్మెంట్ బీఆర్ఎస్ నాయకులు శ్రీగణేష్,దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉపకమీషనర్ రామకృష్ణారావు, అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.


వార్త VAARTHA CLASSIFIEDS

**BUSINESS**

★ BPCL government authorised ND distributorship for sale Location : Mehdipatnam Gowdown: Shamshabad Contact: 9989500989, 9014489379. (Ro.No. 18253)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


## బోనాలు ఉత్సవంలో ఎమ్మెల్యే మైనంపల్లి


అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే

అల్వాల్, జూలై 23 ప్రభాతవార్త: కౌకూర్‌లో బోనాలు ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. అమ్మవారి ఆలయాలు విద్యుత్ కాంతులతో పండుగ వాతావరణాన్ని సంచరించుకున్నాయి. భరత్‌నగర్, కౌకూర్‌లలో బోనాలు ఉత్సవాలులో ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు కార్పొరేటర్ జితేందర్‌నాథ్ ఇతర ప్రజాప్రతినిధులు పాలుపంచుకున్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో బోనం సమర్పించడం జరిగింది. సోమవారం జాతరతో బోనాలు ముగుస్తాయి. ఈ కార్యక్రమంలో ఎసిపి వెంకటిరెడ్డి ఇన్‌స్పెక్టర్ సీతారామ్ బిఆర్ఎస్ నేతలు మల్లికార్జున్, లక్ష్మణ్ యాదవ్, సతీష్, వెంకటేష్, రాజేష్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కాలనీ నేస్తం కాంగ్రెస్ హస్తం

అల్వాల్, జూలై 23 ప్రభాతవార్త: జోరు వానలోనూ మెడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ నిర్వహిస్తున్న కాలనీ నేస్తం కాంగ్రెస్ హస్తం కొనసాగింది. ఆదివారం వెంకటాపురం, అల్వాల్ డివిజన్లలో సాగిన పాదయాత్రలో నందికంటి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టే ప్రజా సంక్షేమ పధకాలను వివరిస్తున్నారు. బిజెపి ప్రభుత్వం హాయంలో కార్పొరేటర్లు ధనిక వర్గాలు మాత్రమే లాభ పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో దొరలు పాలన తప్ప పేద బలహీన వర్గాలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ ద్వారానే అన్ని వర్గాలకు లాభం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు నిమ్మ అశోక్‌రెడ్డి, కృష్ణగౌడ్, శ్రీనివాస్, సంజీవ్‌కుమార్, పవన్, శివకుమార్, ఆశారాణి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మృతి


జవహర్ నగర్‌లో మృతిచెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగం కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్ రెడ్డి

యూసుఫ్‌గూడ, జూలై 23, ప్రభాతవార్త : అన్ని వేళల కార్యకర్తలకు అండగా నిలిచే పార్టీ కాంగ్రెస్ పార్టీ అనీ జుబ్లీహిల్స్ మాజీ శాసన సభ్యులు పి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం వెంగళరావునగర్ డివిజన్ జవహర్ నగర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సైకిల్ లింగం మృతిచెందడంతో ఆయన పార్థవ దేహాన్ని విష్ణువర్ధన్‌రెడ్డి సందర్శించి పూలమాలతో నివాళులు అర్పించారు. అదేవిధంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## సంక్షేమ సంఘం ఎన్నికలు వాయిదా

యూసుఫ్‌గూడ, జూలై 23, ప్రభాతవార్త : గణేష్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుని ఎన్నికలు ఆదివారం జరగాల్సి ఉండగా అనివార్య కారణాల వల్ల వాయిదా వేయడం జరిగిందని ఎన్నికల అధికారి పోతురాజు నర్సింగరావు తెలిపారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే బస్తీ ఎన్నికల్లో భాగంగా గణేష్ నగర్ ఎన్నికలను ఆదివారం నిర్వహించేందుకు అన్నిరకాల ఏర్పాట్లను చేశారు. ముగ్గురు అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేసినప్పటికి అనివార్య కారణాల వలన ఎన్నికలను వాయిదా వేశారు. తిరిగి ఎన్నికలు నిర్వహించే వరకు ప్రస్తుత అధ్యక్షులు తన విధులను నిర్వహించడం జరుగుతుందని గణేష్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఉన్న రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

## మధర్ థెరిసా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక


కమిటీ సభ్యులతో బీఆర్ఎస్ నాయకులు కొలన్ శ్రీనివాసరెడ్డి

నిజాంపేట్,జూలై 23 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి రాజీవ్ గృహకల్ప మదర్‌థెరిసా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీని కొలన్ శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో ఎన్నుకున్నారు.కమిటీ అధ్యక్షుడిగా పోచారం ప్రభాకర్‌రెడ్డి, కమిటీ సభ్యులుగా నర్సింగరావు, దాలినాయుడు, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, అడ్డంకి శ్రీనివాసరావు, నాగభూషణం, శివ, బుజ్జి, మూర్తి, శ్రీనివాస్, పల్లె శ్రీనివాసరావుల ను నియమించారు.

## ఆగస్టు 23న ఖమ్మంలో 'విద్యార్థి సింహగర్జన'

**పోస్టర్ ఆవిష్కరించిన ఎంపి.ఆర్.కృష్ణయ్య**


సింహగర్జన పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ తదితరులు

హైదరాబాద్,జూలై 23,ప్రభాతవార్త: తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్స్ ఆధ్వర్యంలో ఆగస్టు 23న ఖమ్మంలో జరిగే విద్యార్థి సింహగర్జనను విజయవంతం చేయాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈమేరకు ఆదివారం విద్యానగర్‌లో సింహగర్జన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టళ్ల ,గురుకులాల్లో మౌలిక వసతులు కల్పించి సొంతభవనాలు నిర్మించాలన్నారు. హాస్టళ్లలో పూర్తిస్థాయి వార్డెన్లు వర్కర్స్ లేకపోవడం వల్ల విద్యార్థులు హాస్టళ్లలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర రాజధాని హైదాబాద్ నగరంలో 90శాతానికి పైగా అద్దెభవనాల్లో కొనసాగుతుండటం వల్ల దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు నిరంతరం సతమతమవుతున్నారన్నారు. కావున విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఆగస్టు 23న ఖమ్మంలో జరిగే విద్యార్థి సింహగర్జన మీటింగ్‌కు వేలాదిమంది తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు కూరెళ్ల మహేష్‌కుమార్‌గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నక్కా వెంకటేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు గద్దపాటి భరత్ మాదిగ, టిఎస్ఎస్ఏ వర్కింగ్ ప్రెసిడెంట్ మేడి నాగరాజు, బిసి సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలం వెంకటేష్, జిల్లపల్లి అంజి, శైలజ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్‌నగర్ డివిజన్‌లో సమస్యలపై ఆరా

జీడిమెట్ల,జూలై23 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని జైభీమ్ నగర్, మైత్రినగర్, సూరారంకాలనీలలో ఆదివారం మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సురేష్‌రెడ్డి మాట్లాడుతూ కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా నష్టపోయిన వారిని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కాలనీలు, బస్తీల్లో ఎలాంటి సమస్యలు ఎదురైన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## బిజెపిలోకి పలు పార్టీల నాయకులు


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కూన శ్రీశైలంగౌడ్

జీడిమెట్ల, జూలై 23 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధి లోని కైసర్‌నగర్, హెచ్ఏఎల్ కాలనీకి చెందిన వివిధ పార్టీల నాయకులు ఆదివారం బీజేపి రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ సమక్షంలో బీజేపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలతో విసుగు చెందారని, ప్రధాని నరేంద్ర మోదీ సుపరిపాలనకు ఆకర్షితులై బీజేపి పార్టీలో చేరుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపి పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపి అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి, నాయ కులు రవి, సాయినాథ్, శ్రీనివాస్‌రెడ్డి, సాయిరాంరెడ్డి, శ్రీనివాస్‌రావు, మధు, రఘు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో ఫుట్ బాల్ స్కేటింగ్ ఈవెంట్‌కు ఏర్పాట్లు

**ఫెడరేషన్ అధ్యక్షుడు మెహతి సల్మాన్ పార్**


మాట్లాడుతున్న అధ్యక్షుడు ఫెడరేషన్ అధ్యక్షుడు సల్మాన్ ఫార్

తార్నాక, జులై 23 ప్రభాతవార్త: ఏసియాలోనే మొట్టమొదటి సారిగా హైదరాబాద్ నగరంలో ఫుట్ బాల్ స్కేటింగ్ క్రీడా పోటీలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇంటర్నేషనల్ ఫుట్ బాల్ స్కేటింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు మెహతి సల్మాన్ పార్, జాహ్ అబ్బాలీ హంద్రూ పేర్కొన్నారు. ఈ అంతర్జాతీయ క్రీడా పోటీలకు సంభందించి ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ రకాల అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఇండియాలో ఫుట్ బాల్ స్కేటింగ్ నిర్వాహణ ఎలా సాగాలి,రిఫరీలు నియమ, నిభందనలు పాటించే విధి విధానాల గురించి క్రీడాకారులకు, కోచ్‌లకు, నిర్వాహకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్రీడలు 50 ప్రపంచ దేశాల్లో ఉందని ఇండియాలో కూడా ఈ ఆటపై చాలా మక్కువ ఉందని వారు పేర్కొన్నారు. ఐపిటిసి ప్రసిడెంట్ దిపక్ కుమార్,ఐపీటీసీ జనరల్ సెక్రటరీ అబ్దుల్ ఖదీర్, ఐపిటిసి కోషాదికారి సయ్యద్, అశోక్ అహ్మద్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సల్మాన్ ఐపిటిసీ అధ్యక్షుడు దీపక్ కుమార్‌ను ఘనంగా సత్కరించారు.

## మీర్‌పేట్‌లో భక్తిశ్రద్ధలతో బోనాలు


అమ్మవారికి బోనం సమర్పిస్తున్న కార్పొరేటర్ అక్కి మాధవి ఈశ్వర్‌గౌడ్

సరూర్‌నగర్, జూలై 23 ప్రభాతవార్త: మీర్‌పేట్‌లో ఆదివారం బోనాల పండుగను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ క్రమంలో ఆదివారం పండుగను ఘనంగా జరుపుకున్నారు.

## అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే


దండు మారెమ్మ కు బోనం సమర్పిస్తున్న డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి

బేగంపేట జులై 23,ప్రభాతవార్త : బోనాల ఉత్సవాలలో భాగంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని బాలంరాయి శ్రీదండు మారెమ్మ దేవస్థానంలో ఆదివారం అమ్మ వారికి జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి బోనం సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ ఈ ఓ శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో స్వాగతం పలికి ఆలయంలోకి తోడ్కొని వెళ్లారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ దంపతులతో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహింపజేసారు.అనంతరం ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే నని ప్రజలందరూ తల్లి దయతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆషాడ బోనాల ఉత్సవాలకు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని,దేవాలయాలకు ఆర్థిక సహాయ సహకారాలు అందించిందని తెలిపారు. అమ్మ దయతో మూడోసారి ముఖ్యమంత్రి గా కే సీ ఆర్ కావాలని ఆమె ఆకాంక్షించారు.

## బోనాల వేడుకల్లో పాల్గొన్న గజ్జెల నాగేశ్


అంబేద్కర్ నగర్ పూజలు చేస్తున్న గజ్జెల నాగేశ్ తదితరులు

కంటోన్మెంట్,జూలై 23 ప్రభాతవార్త: బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని జిహెచ్‌ఎంసి 150వ డివిజన్ లోని అంబేద్కర్ నగర్‌లో నిర్వహించిన బోనాల వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నాగేశ్‌ను బస్తీ నాయకులు ఘనంగా సత్కరించారు.


భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యాలయం ప్రారంభత్సోవంలో పాల్గొన్న ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ భగవంత్‌రావుతోపాటు బిజెపి నాయకులు శంకర్‌లాల్ యాదవ్,కృష్ణగుప్త,రాజేందర్ ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# గురుకుల పాఠశాలల సమన్వయ అధికారిని సస్పెండ్ చేయాలి

## పిడిఎస్‌యు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్

**మొయినాబాద్, జూలై 23 ప్రభాతవార్త:** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల సమన్వయ అధికారిణి శారద వెంకటేష్‌ను సస్పెండ్ చేయాలని పిడిఎస్‌యు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ డిమాండ్ చేశారు. మొయినాబాద్ మండలంలో ఉన్న గురుకుల బాలికల పాఠశాల ఉపాధ్యాయులపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. గురుకుల బాలిక వసతి గృహంలో గత నాలుగు రోజుల కిందట జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంఘటన నేపథ్యంలో ఆ వసతి గృహాన్ని పిడిఎస్‌యు బృందం ఆదివారం పరిశీలించింది. అనంతరం రాజేష్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలకు తమ పిల్లలను పంపించాలంటేనే తల్లిదండ్రులు భయపడుతున్నారని అన్నారు. ప్రభుత్వ అధికారులు కూడా గురుకుల పాఠశాలలను చిన్న చూపు చూస్తున్నారని అన్నారు. గురుకుల పాఠశాలలో సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయని అన్నారు. ఆ పాఠశాల ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతుంటే అన్నీ సక్రమంగానే ఉన్నాయని చెబుతున్నారని, కానీ విద్యార్థులను అడిగితే వారు చెప్పే సమస్యలు ఎన్నో ఉన్నాయని అన్నారు. గురుకుల పాఠశాలల ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధికారణి శారద వైఖరి అత్యంత దారుణంగా ఉందని అన్నారు. ఇక్కడ ఉన్న సమస్యలను పరిష్కరించకుండా ఎవరు వచ్చినా, అడిగినా నోరు విప్పవద్దని విద్యార్థులకు చెప్పడం సిగ్గుచేటని అన్నారు. విద్యార్థులను ఇలా భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా ఇక్కడ సమస్యలేవీ అధికారిణి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఆమెను ప్రభుత్వం సస్పెండ్ చేయాలని, పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం 1600 మంది విద్యార్థుల బలిదానాలతో ఏర్పడితే ఇదే రాష్ట్రంలో విద్యా వ్యవస్థ భ్రష్టుపట్టిపోయిందని అన్నారు. విద్యార్థులకు సౌకర్యాలు లేవని, భవనాలు లేవని, నిధులు విడుదల చేయకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తోందని ఆయన ధ్వజమెత్తారు. వారం రోజుల్లో పాఠశాలల్లో పరిస్థితిని మార్చకపోతే, ఇదే పరిస్థితి కొనసాగితే పిడిఎస్‌యు తరఫున విద్యార్థుల కోసం వారి తల్లిదండ్రులతో కలిసి మొయినాబాద్ రోడ్డుపై ఉద్యమిస్తామని హెచ్చరించారు.



గురుకుల బాలిక వసతి గృహాన్ని సందర్శించిన పిడిఎస్‌యు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్



పాతకొడంగల్‌లో సమస్యలపై ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

## గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే

కొడంగల్,జూలై 23ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తు గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్, బొంరాస్‌పేట్ మండలాల పరిధిలోని పాతకొడంగల్,పాతకొడంగల్ తండా, ఎన్కెపల్లి తదితర గ్రామాల్లో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రోడ్లు,విద్యుత్,వర్షాల వల్ల కలిగిన ఇబ్బందులను నేరుగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయా సమస్యల పరిష్కారంపై సంభందిత అధికారులతో మాట్లాడి పరిష్కారించాలని ఆదేశించారు.అనంతరం ఇటీవలే ప్రమాదాలు.అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న పార్టీ కార్యకర్తలను పరామర్శించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్,హరీష్‌రావు, సబితాఇంద్రారెడ్డిల సహకారంతో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి పుష్కలంగా నిధుల మంజూరీతో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు.కార్యక్రమం లో బీఆర్‌ఎస్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్,కోట్ల యాదిగిరి,శేరి నారాయణరెడ్డి,మహేందర్‌రెడ్డి,రాములు,నవాజోద్దిన్ తదితరు లు పాల్గొన్నారు.

## సంఘం అభివృద్ధికి కృషి చేస్తా : సుదర్శన్

**షాబాద్, జూలై 23, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా కురుమ యువ చైతన్య సమితి ఉపాధ్యక్షులుగా షాబాద్ మండలం రేగడిదో స్వాద గ్రామానికి చెందిన కందాడ సుదర్శన్‌ను సంఘం రాష్ట్ర అధ్య క్షుడు కుండె శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా నాపై నమ్మకముంచి నాకు జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్న సంఘం నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో సంఘం బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

## సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెడితే కేసులు : సీఐ రాములు

**కొడంగల్,జూలై 23ప్రభాతవార్త** సోషల్ మీడియా వేదికగా అభ్యంతరకర పోస్టులె పెడితే కేసుల నమోదుతో కఠిన చర్యలు తప్పవని సీఐ ఏ.రాములు పేర్కొన్నారు.ఆదివారం స్దానిక పోలీస్టషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతు ఇటీవలే సీఎం కేసీఆర్ చిత్రపటంతో బలగం సినిమాలో బాలిబాలి పాటతో సోషల్‌మీడియా ద్వారా రావులపల్లికి చెందిన కుర్వ అశోక్ వైరల్ చేసిన సంఘటనపై ఫిర్యాదు రావడం తో కుర్వ అశోక్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మా ట్లాడుతు వాట్సఫ్, ట్విట్టర్, ఫేస్‌బుక్, షేర్‌చాట్ ద్వారా పార్టీలు,మతాల వారి మనోభావాలు రెచ్చగొట్టేలా,దెబ్బతీసేలా ప్రకటనలు చేయడం చట్టరీత్యా నేరంగా పరిగణించడం జరుగుతుందన్నారు.చట్టానికి వ్యతిరేకంగా ఎవ్వరైనా అభ్యంతరకర పోస్టులతో వైరల్ చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## చౌదరిగూడ స్వర్ణగిరికాలనీలో ఘనంగా బోనాలు



చౌదరిగూడ స్వర్ణగిరికాలనీలో స్వర్ణమైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ జీడీప్లోర్ లీడర్ హరివర్ధన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, జూలై 23, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ పంచాయతీ పరిధిలోని స్వర్ణగిరికాలనీలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. కాలనీలోని స్వర్ణమైసమ్మ అమ్మవారికి బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి నైవేద్యం సమరి ్పంచారు. ఉదయం నుంచి ప్రజలు అమ్మవారి దర్శనానికి బారులు తీరి ప్రత్యేక పూజలు చేశారు. మేకలు, కోళ్ల బలి ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని పూజలు చేయగా శాలువాతో సన్మానించారు. తెలంగాణ సంస్కృతికి బోనాలు అద్దం పడుతాయని ప్రజలు ఘనంగా జరుపుకోవాలని ఆయన ఆకాక్షించారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, ఎంపిటిసి పులకంటి భాస్కర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్, వార్డుసభ్యులు బండ్లగూడెం వాణిగౌడ్, రడమల్ల బోజిరెడ్డి, మంద స్వామిదాస్, గుమ్మడివెల్లి భాస్కర్, కోఆప్షన్‌సభ్యులు సురేశ్‌నాయక్, మాజీ వార్డుసభ్యులు బొమ్మగోని శ్రీనివాస్‌గౌడ్, నాయకులు నాగేశ్‌గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, దావిద్‌రెడ్డి, శ్రావణ్‌నాయక్, విజయ్, బాల్‌రాజ్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ఉరి తాళ్లతో పంచాయతీ కార్మికుల నిరసన

**అక్కన్నపేట, జూలై 23, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని చేస్తున్న సమ్మె ఆదివారాన్ని 18వ రోజుకు చేరుకుంది. ఇన్నిరోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించు కోవడం లేదని కార్మికులు మండిపడ్డారు.ఇప్పటికైనా తమ సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రంలో ఉరి తాళ్లతో నిరసన తెలిపారు.

## బిటి రోడ్డు మంజూరు చేయాలని ధర్నా

**అక్కన్నపేట, జూలై 23, ప్రభాతవార్త :** మండలంలోని అంబర్‌నాయక్ తండాకు బిటీ రోడ్డు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం రోజున బిజెపి గిరిజన మోర్చ మండల అధ్యక్షుడు బానోతు అనిల్‌నాయక్ డిమాండ్ చేశారు.తండాకు వెంటనే బిటి రోడ్డు మంజూరు చేయాలని ఆ గ్రామస్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు భూక్య వెంకటేష్‌నాయక్, చిన్ననాయక్, సంద్రూ, భాస్కర్, చిన్నానాయక్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో బహుజనులదే రాజ్యాధికారం

### బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ క్షత్రియ

**మొయినాబాద్, జూలై 23 ప్రభాతవార్త:** రాబోయే రోజుల్లో బహుజనులదే రాజ్యాధికారమని బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ క్షత్రియ అన్నారు. మొయినాబాద్ మండలంలోని నాగిరెడ్డిగూడ గ్రామానికి చెందిన జీనుకుంట కాశి విశ్వనాథ్‌ను మొయినాబాద్ మండల బిఎస్పీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా విజయ్ క్షత్రియ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బహుజనులు అధికారాన్ని దక్కించుకుంటారని అన్నారు. బిఎస్పీ ప్రజల గుండెల్లోకి చొచ్చుకుపోతోందని, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి బిఎస్పీకే అధికారం ఇస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో బహుజన వాదాన్ని ప్రజల్లోకి తీసుకెళుతున్నారని అన్నారు. ఆయన అలుపెరుగని ధీరుడిలా పని చేస్తూ బహుజన రాజ్యాధికారం కోసం కంకణం కట్టుకున్నారని అన్నారు. నూతనంగా ఎన్నికైన కాశీవిశ్వనాథ్ మాట్లాడుతూ బిఎస్పీ అంటే సొంత ఇంటి పార్టీగా భావిస్తున్నానని, రాష్ట్ర నాయకత్వం తనపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతను తప్పకుండా నెరవేరుస్తానని అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ అడుగుజాడల్లో నడిచి పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల అసెంబ్లీ అధ్యక్షుడు జి చందు, ఇన్‌చార్జి రాజమహేంద్ర వర్మ, జిల్లా కార్యదర్శి అబ్రహం లింకన్, మండల బిఎస్పీ నాయకులు శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే

**బొంరాస్‌పేట్,జూలై23,ప్రభాతవార్త :** ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి బొంరాస్‌పేట్ మండల పరిధిలోని ఎన్కెపల్లి గ్రామంలో ఆదివారం పర్యటించారు.ఈ సందర్బంగా వార్డులలోఉన్న సమస్యలను ప్రజలను అడిగితెలుసుకున్నారు.వార్డులో పర్యటించి వర్షాలకు రోడ్లు,విద్యుత్‌కు కల్గిన ఇబ్బందులను ఎమ్మెల్యే నేరుగా ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలను తెలుసుకోని వెంటనే అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరిగిందన్నారు.రోడ్డుప్రమాదం,అనారోగ్యంతో మరణించిన పార్టీ కార్యకర్తల ఇంటికి వెళ్ళి వారి కుటుంబసభ్యులను పరామర్శించి,మీ కుటుంబానికి అండగా నేనుంటాను అని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలను నివారించాలి

**ఘట్‌కేసర్, జూలై 23, ప్రభాతవార్త:** ప్రస్తుత వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. గాలివానకు కరెంట్ స్తంభాలు కూలిపోవడం, తీగలు కిందకు వంగివేలాడటం, కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ప్రమాదాలు జరిగే ఆస్కారముందని అంటున్నారు. ప్రతి మూడు నెలలకు ఒక సారి జరిగే మండల పరిషత్ సాధారణ సమావేశంలో కరెంట్ సమస్యలపై ప్రజాప్రతినిధులు మొరపెట్టుకుంటున్నా అధికారులు సమస్యలు పరిష్కారం చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఇటీవలే ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ ఎంఎల్ఆర్ కాలనీ సమీపంలో మూడు గేదెలు కరెంట్‌షాక్‌తో మృత్యువాతపడ్డాయి. స్థానిక వ్యవసాయ క్షేత్రంలో సామల వెంకట్‌రెడ్డి చెందిన మూడు పాడిగేదెలు గడ్డి మేస్తుండగా కరెంట్ స్తంభం కూలి తీగలు గేదెలపై పడటంతో కరెంట్‌షాక్‌కు గురై మృతి చెందాయి. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే కరెంట్ స్తంభం కూలిపోయిందని తన గేదెలు కరెంట్ షాక్‌తో మృతిచెందాయని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఘట్‌కేసర్ అంబేద్కర్‌నగర్, గాంధీనగర్, ఎదులాబాద్, చౌదరిగూడ, పోతరాజుగూడ, ఫకీర్‌టెక్యా, తేనుగూడెం, ఎన్ఎఫ్‌సీనగర్, కొండాపూర్, మక్తా, ఘణాపూర్, బొక్కోనిగూడ తదితర చోట్ల వ్యవసాయ పొలాలలో తీగలు లూప్‌లైన్లు ఉన్నాయని, వంగిన స్తంభాలను సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

## మహిళల నగ్నఊరేగింపు దేశానికే తలవంపు



అంబేద్కర్‌కు నివాళులు అర్పించి రాజ్యాంగ పీఠికపై ప్రమాణం చేస్తున్న ఎస్ఎంసీ చైర్మన్ కుమార్, పీబీఐ జిల్లా కన్వీనర్ అరుణ్‌కుమార్

**ఘట్‌కేసర్, జూలై 23, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లేందుకు 119వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా కన్వీనర్ మీసాల అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రతాపసింగారం జడ్పీహైస్కూల్ ఎస్ఎంసీ చైర్మన్ బద్దం కుమార్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ దేశప్రజలకు అందించిన సేవలను ఆయన కొనియాడూ అంబేద్కర్‌ను యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. మణిపూర్‌లో మహిళల్ని నగ్నంగా ఊరేగించిన సంఘటన దేశానికే మాయని మచ్చ అని పీబీఐ కన్వీనర్ అరుణ్‌కుమార ఆందోళన వ్యక్తం చేశారు. యావత్తు దేశం సిగ్గుతో తలదించుకునేలా అమానవీయమైన చర్యకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం భారత రాజ్యాంగ పీఠికపై అందరూ ప్రమాణం చేశారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాసు, ప్రధానకార్యదర్శి ఇరిటం శ్రీనివాస్, నవీన్‌కుమార్, హరిప్రసాద్, వెంకటేశ్వరరావు, అంజయ్య, రూపేష్ పాల్గొన్నారు.

## వర్షాకాల పంటలసాగుకు సాగునీరు విడుదల

**బొంరాస్‌పేట్,జూలై23,ప్రభాతవార్త :** వర్షాకాల పంటలసాగుకు సాగునీరు విడుదల చేసిన బొంరాస్‌పేట్ మండలం కోత్తూర్ సర్పంచ్ మహేందర్.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కోత్తూర్ గ్రామంలో ఉన్న చెరువులోకి పూర్తి స్థాయిలో నీరు చేరడంతో గ్రామపెద్దలు,రైతుల అధ్వర్యంలో చేరువు క్రింద ఉన్న సాగుభూములకు వర్షాకాలం పంటలసాగుకోసం ప్రత్యేక పూజలు నిర్వహించి తూము తెరచి ఆదివారం నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్,రైతులు,గ్రామప్రజలు,యువకులు పాల్గోన్నారు.

## అఖిల భారత యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్‌యాదవ్

**బెజ్జంకి, జూలై 23, ప్రభాతవార్త:** అఖిలభారత యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన దొంతరవేణి శ్రీనివాస్‌యాదవ్, జిల్లా కార్యదర్శిగా వడ్లూరి గ్రామానికి చెందిన అమ్ముల ఓదయ్య యాదవ్ లను నియమించినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం చైర్మన్ పోచబోయిన శ్రీహరి యాదవ్, జిల్లా అధ్యక్షులు మామిండ్ల ఐలయ్య యాదవ్‌లు తెలిపారు. మండల యాదవ సంఘం నాయకులు మ్యాకల శ్రీకాంత్ యాదవ్, రొడ్డ మల్లేశం యాదవ్, ప్రభాకర్ యాదవ్ పాల్గొన్నారు.



శిబిరంలో వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

## 470 మందికి వైద్య పరీక్షలు..మందుల పంపిణీ

**ఘట్‌కేసర్, జూలై 23, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిభిరంలో 470 మందికి వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. చౌదరిగూడ పంచాయతీ పరిధిలోని విజయ్‌పురికాలనీ రోడ్డు నెం:2 రోటర్‌డ్యామ్ స్కూల్ పక్కన నీలిమ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత శిభిరం ఏర్పాటు చేశామని తెలిపారు. శిభిరంలో జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్స్, గైనకాలజీ, పీడియాట్రిక్స్, పల్మోనాలజీలకు సంబంధించిన వైద్య సేవలను అందించారు. వైద్యులు, సిబ్బంది ప్రజలకు బీపీ, షుగర్, పలు రక్త పరీక్షలు చేసి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. చౌదరిగూడ మాజీ సర్పంచ్ బైరు రాములుగౌడ్, పంచాయతీ కోఆప్షన్ సభ్యులు అల్వాల వెంకటేశ్, విజయపురికాలనీ అధ్యక్షులు ప్రతాపరెడ్డిలు విచ్చేసి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. శిభిరానికి వచ్చిన ప్రజలకు 50 శాతం రాయితీకి సంబంధించిన ఆరోగ్యకార్డును నీలిమ ఆసుపత్రి సీఓఓ ఎస్.నీలిమ అందజేశారు. వెంకటాపూర్‌లోని నీలిమ ఆసుపత్రిలో ఆరోగ్యకార్డు ద్వారా 50 శాతంపై పరీక్షలు, చికిత్స, మందులు అందజేస్తారని ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలు కూల్చివేయాలి



మామిళ్ల నాలా బఫర్ జోన్‌లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం

**శంకర్‌పల్లి, జూలై 23 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మండలంలోని మాలింగాపురం గ్రామంలో మామిళ్ల నాలా బఫర్ జోన్‌లో అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి సుమారు 20 దుకాణాలు అక్రమంగా నిర్మిస్తున్నాడు. అవన్నీ నాలా బఫర్ జోన్‌లో ఉన్నందున వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. నాలా పక్క నుంచి లక్ష్మారెడ్డి గూడ గ్రామానికి రోడ్డు సౌకర్యం ఉంది. అయితే అక్రమ నిర్మాణాలతో రోడ్డు చిన్నదిగా మారుతోందని అన్నారు. దీంతో రైతులు పలు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై నీటిపారుదల శాఖ అధికారులు నోటీసులు జారీ చేసినా అక్రమ నిర్మాణాలు ఆపడం లేదు. రెవెన్యూ అధికారులు ఈ అక్రమ నిర్మాణాలను గుర్తించి కూల్చి వేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## అభివృద్ధికి ఆకర్శితులై బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు



ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

కొడంగల్,జూలై 23ప్రభాతవార్త

బీఆర్ఎస్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్శితులై కొడంగల్ నియోజకవర్గంలో వివిధ పార్టీల నుంచి భారీగా పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.స్దానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఎస్పీ, కాంగ్రెస్, బీజేపీ తదితర పార్టీల నుంచి నాయకులు భారీగా బీఆర్ఎస్ పార్టీలో చేరికల పరంపర కొనసాగుతుంది.ఈ క్రమంలో ఆదివారం ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఎస్పీ పార్టీ నుంచి కన్నోజు వెంకటేశ్వర్లుతో పాటు 70 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన నాయకులకు ఎమ్మెల్యే పార్టీ కండువాలతో సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్బంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతు బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నదని,రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మరోసారి పట్నం నరేందర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు.ఈ సందర్బంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్,మాజీ సర్పంచ్ రమేష్‌బాబు,నవాజోద్దిన్,అబ్దుల్ వాహెబ్,కోట్ల యాదగిరిలతో పాటు గోవర్దన్‌చారి,సోమయాచారి,సాకలి సాయిలు,జయప్ప,మహ్మద్ కస్తూర్‌పల్లి,శేఖర్,కురువ వెంకటప్ప,మల్లమ్మ,నరసమ్మ పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

### -బోనాల పండుగ పూట విషాదం

**ఘట్‌కేసర్, జూలై 23, ప్రభాతవార్త:** బైక్ అదుపుతప్పి ఓసాఫ్ట్‌వేర్ ఉద్యోగికి తీవ్రగాయాలై మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచే సుకుంది. ఘట్‌కేసర్ సీఐ మహేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడ మారుతీనగర్‌కు చెందిన డాక్యుమెంట్ రైటర్ కెవిఎల్ఎన్ చారీ కుమారుడు కందూరి సూరజ్ (26) శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతిచెందాడు. సూరజ్ తన స్నేహితుని కారు తీసుకొని వెళ్లి పని ముగింపుకొని తిరిగి రాత్రి 10 గంటలకు ఘట్‌కేసర్ ఇడబ్ల్యుఎస్‌కాలనీలోని స్నేహితులు వంశీకృష్ణ, ప్రవీణ్ ఇంటికి కారు అప్పగించడానికి వెళ్లాడు. రాత్రి 12:30 గంటల సమయంలో తిరిగి తన బైక్ (టిఎస్08హెచ్‌డి-8042)పై శివారెడ్డిగూడకు బయలుదేరారు. ఈక్రమంలో మాధవరెడ్డి వంతెన వద్ద బైక్ అదుపుతప్పి రహదారి సేఫ్టీఇనుప రాడ్‌ను ఢీకొట్టింది. దీంతో సూరజ్ ఇనుప రాడ్‌తో బలమైన గాయంకాగా బైక్ అతని మీద పడిపోయింది. అర్ధరాత్రి 12:40 గంటలకు వంతెనపైన వాహనాలు రాకపోవడంతో ఎవరు చూడలేదు. అప్పటికే సూరజ్ మృతిచెందగా అటుగా ఓవచ్చిన వాహనదారుడు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు ఘటనా స్థలానికి చేరుకొని శవాన్ని ఆసుపత్రికి తరలించారు. కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చిన పోలీసులు మృతుని వివరాలు సేకరించి శవాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టమ్ అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించగా ఆదివారం సాయంత్రం అంత్యక్రియలు జరిగాయి. సూరజ్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడని ఇంకా వివాహం కాలేదని మృతుని మేనమామ ధారూరి రవికాంత్‌చారీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు.



దాతను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

## రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణానికి విరాళం

యాచారం, జూలై 23 ప్రభాతవార్త

యాచారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి గుట్టపై గల శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణానికి గాను ఆదివారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామానికి చెందినే ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, జిల్లా కుమ్మర సంఘం యూత్ విభాగం అధ్యక్షుడు అడాల గణేష్ వరలక్ష్మి దంపతులు రూ. 1,16,000 విరాళాన్ని ఆలయ, నిర్వాహణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు అభినందించారు. వారి కుటుంబానికి అమ్మవారి కరుణా కటాక్షాలు అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా దాతను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

## బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ గ్రామశాఖ ఆర్థిక సాయం



మృతిడి కుటుంబానికి సహాయం అందజేస్తున్న దృశ్యం

యాచారం, జూలై 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని మొండిగౌరెల్లి గ్రామానికి చెందిన కర్నాటి యాదయ్య, నరమ్మలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. భాదిత కుటుంబానికి బిఆర్ఎస్ గ్రామ శాఖ సేకరించిన రూ. 19,300 నగదును ఆదివారం గ్రామ సర్పంచ్ బండమీది కృష్ణ చేతుల మీదుగా భాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యూత్ ప్రచార కార్యదర్శి తాండ్ర శివలింగం, గ్రామశాఖ అధ్యక్షుడు కట్టెల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి దేరంగుల శ్రీను, సోషల్ మీడియా కన్వీనర్ చిట్టిపల్లి రాజు, వార్డు సభ్యులు మౌనిక ప్రహ్లాద్, పార్టీ సీనియర్ నాయకులు గౌరోజు శ్రీనివాస్‌చారి, మేకల యాదయ్య, ఎల్లయ్య, పుల్లయ్య, యర మహేష్, పిడుగు మహేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోవుల సంరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : వాసవి క్లబ్



గోవులకు పశుగ్రాసం అందజేసిన వాసవి క్లబ్ సభ్యులు

యాచారం, జూలై 23 ప్రభాతవార్త

గోవుల సంరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మండల అధ్యక్షుడు ప్రొద్దుటూరు సురేందర్ గుప్తా కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఉన్న గోశాలకు ఆయన పశువుల మేతను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గో సంపద, వాటి సంరక్షణ రోజు రోజుకు మందగిస్తుందని గుర్తు చేశారు. గోవు అమ్మలాంటిదని తెలిపారు. గోవు పాలు ఆరోగ్యానికి, చిన్నపిల్లల పెరుగుదలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గోవులకు మేతను అందించేందుకు మనమందరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్సి వినయ్ సంతోష్, జెర్సీ కొమిరిశెట్టి గణేష్ గుప్తా, మండల జనరల్ సెక్రటరీ సోమ నరేష్ గుప్తా, వాసవి క్లబ్ సభ్యులు విసంశెట్టి సంతోష్ గుప్తా, ఉప్పల ప్రభాకర్ గుప్తా, నల్ల నరసింహ గుప్తా, పోలిశెట్టి శివకుమార్ గుప్తా, హస్తినాపురం వాసవి క్లబ్ సెక్రటరీ గంధం అయ్యన్న గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటన నిందితులను కఠినంగా శిక్షించాలి

### పిఎసిఎస్ డైరెక్టర్ మక్కపల్లి స్వరూపా శ్రీనివాస్

యాచారం, జూలై 23 ప్రభాతవార్త

మణిపూర్ రాష్ట్రంలో గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించిన వారిని కఠినంగా శిక్షించాలని కోఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ మక్కపల్లి స్వరూపా శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ భారతదేశం తలదించుకునేలా మణిపూర్ ఘటన చోటుచేసుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు. మణిపూర్‌లో కొన్ని జాతుల మధ్య జరిగిన వరుస ఘర్షణలతో రాష్ట్రం అట్టుడికి పోతుందని గుర్తు చేశారు. కొంత మంది అల్లరి మూకలు మహిళలను పాశవికంగా హింసించి అత్యాచారానికి పాల్పడడం, నగ్నంగా ఊరేగించడం భరతమాతకే అవమానమని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులు, మహిళలు, గిరిజనులపై ఎక్కువగా దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మణిపూర్ అల్లను కట్టడి చేయడంలో కేంద్ర ప్రభుత్వం, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ఈ అల్లర్ల వెనుక ఏ శక్తులు దాగి ఉన్నాయో కేంద్ర ప్రభుత్వం తేల్చాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో ఇంత జరుగుతున్నా ప్రధాని మోదీ ఎందుకు స్పందించడం లేదన్నారు. ఈ ఘటనలు జరిగి రోజులు గడుస్తున్నా అక్కడి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా మణిపూర్‌లో ఈ దాడులు చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### -మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్ టౌన్, జూలై 23, ప్రభాతవార్త :** పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. ఆదివారం పట్టణంలోని 18వ వార్డు బుడగ జంగాల కాలనీలో మున్సిపల్ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు పది గంటల పది నిమిషాల కార్యక్రమం కౌన్సిలర్ మిర్యాల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ వ్యక్తి గత శుభ్రతతోపాటు తమ పరిసరాలను సైతం శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.